TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 136 | గురువారం 24 సెప్టెంబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

ఎన్నికల కమిషన్‌లో విభేదాలపై

దుమారం.. ఖండించిన ఈసీ

కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ)లో విభేదాలు తలెత్తాయన్న వార్తలు దుమారం రేపుతున్న నేపథ్యంలో.. ఎన్నికల సంఘం వర్గాలు స్పందించాయి. ఆ ఆరోపణల్ని ఖండిస్తూ.. ఎన్నికల కమిషనర్ల మధ్య ఎలాంటి అధికారిక విభేదాలూ లేవని తెలిపాయి. కమిషనర్లు చేసిన కొన్ని పరిశీలనలను మాత్రమే అధికారులు పరిశీలించారని పేర్కొన్నాయి. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ సహా ఈసీలు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి అభిప్రాయాలతోనే అన్ని నిర్ణయాలు తీసుకుంటున్నట్టు వెల్లడించాయి. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ(సర్) సహా అన్ని నిర్ణయాలూ ముగ్గురు కమిషనర్ల ఆమోదంతో, ఏకాభిప్రాయంతోనే జరిగాయని స్పష్టం చేశాయి.

2

హానికర ఉత్పత్తుల ప్రచారంపై

రాష్ట్రపతి ముర్ము కీలక వ్యాఖ్యలు

సినీ నటులు తమకున్న ప్రజాదరణను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఆరోగ్యానికి హాని కలిగించే ఉత్పత్తులను ప్రచారం చేసే ముందు వారు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలని సూచించారామె. అయితే.. ముర్ము వ్యాఖ్యలపై సామాజిక మాధ్యమాల్లో చర్చలు జోరందుకున్నాయి. హానికరమన్న ప్రొడక్ట్స్‌ను ప్రచారం చేయొద్దని చెబుతున్నప్పుడు.. వాటి తయారీ, విక్రయాలపై ప్రభుత్వాలు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పలువురు నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. కాగా.. నిన్న(మంగళవారం) 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల కార్యక్రమంలో భాగంగా.. రాష్ట్రపతి ముర్ము సినీ ప్రముఖులను ఉద్దేశించి మాట్లాడారు.

2

2

పీఓకేలో మారణహోమంపై

దర్యాప్తు జరగాలి..

పీఓకేలో సామాన్య పౌరుల్ని పాక్ దళాలు అన్యాయంగా పొట్టన పెట్టుకుంటున్నాయని ఓ కశ్మీరీ యువతి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మారణహోమంపై స్వతంత్ర దర్యాప్తు జరగాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాద బాధితుల కోసం పనిచేసే ఏటీవీకే సంస్థ తరఫున తస్లీమా అఖ్తర్ జెనీవాలోని ఐక్యరాజ్య సమితి మానవహక్కుల మండలి 63వ సమావేశంలో తాజాగా ప్రసంగించారు. తమ కనీస హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న పౌరుల్ని పాక్ దళాలు చంపేస్తున్నాయని మండిపడ్డారు. ఈ మధ్య కాలంలో పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శాంతియుత నిరసనలు జరుగుతున్నాయని తీసుకెళ్లారు.

పాలమూరుకు ఉపశమనం..

తెలంగాణలోని జూరాల ప్రాజెక్టుకు నీటి విడుదలకు కర్ణాటక సర్కార్ అంగీకారం తెలిపింది. అల్మట్టి నుంచి మూడు టీఎంసీల నీటిని విడుదల చేసేందుకు కర్ణాటక సీఎం డీకే శివకుమార్ సానుకూలంగా స్పందించారు. అంతర్‌రాష్ట్ర జలాల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ బృందం.. కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో సమావేశం అయ్యారు. ఈ భేటీలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు జి. మధుసూదన్ రెడ్డి, మేఘరెడ్డి ఉన్నారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో ఆల్మట్టి నుంచి జూరాలకు నీటిని విడుదల చేయాలని ఇప్పటికే మంత్రులు వినతిపత్రం సమర్పించిన విషయం తెలిసిందే.



- నీటి విడుదలకు కర్ణాటక గ్రీన్ సిగ్నల్..
- అంతర్‌రాష్ట్ర జలాల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ బృందం..
- కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో సమావేశం
- మంత్రుల విజ్ఞప్తికి కర్ణాటక సీఎం అంగీకరించారు
- నీటి విడుదలలో ఆలస్యం చేయకుండా వెంటనే చర్యలు
- సీఎం రేవంత్‌రెడ్డి నిన్న తనకు ఫోన్ చేశారు
- అసెంబ్లీలో ఉండటంతో రేవంత్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడలేకపోయా
- కర్ణాటక సీఎం డీకే శివకుమార్

2 లో..

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది..

రాష్ట్రంలో కరెంట్ పోయింది: కేటీఆర్

2

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది.. రాష్ట్రంలో కరెంట్ పోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే కరెంట్ ఉండదని తాము ముందే చెప్పామని ఆయన గుర్తు చేశారు. తాము అప్పుడు చెప్పిందే ప్రస్తుతం జరుగుతోందని అన్నారు. బుధవారం హైదరాబాద్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. విద్యుత్ కోతలతో ప్రజలు అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



2

వికారాబాద్‌లో దారుణం.. చిన్నారులతో అసభ్యంగా ప్రవర్తించిన టీచర్..

ఎన్నికల సంఘంపై ప్రియాంక,

రాహుల్, ఖర్గే ఘాటు వ్యాఖ్యలు

2

ఈసీ నియామక చట్టంపై

సుప్రీంలో భిన్న తీర్పులు

2

కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (జజుజ), ఇతర ఎన్నికల కమిషనర్ల (జుజ) నియామకానికి సంబంధించిన 2023 కొత్త చట్టం చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో భిన్న తీర్పు (రాజూశ్రీత్ ఎవతీసఱఖ్) వెలువడింది.

‘ది ప్యారడైజ్’ కోసం నాని ప్రత్యేక విజ్ఞప్తి.. సీఎం రేవంత్ స్పందన ఇదే

‘ది ప్యారడైజ్’ సినిమాకు సంబంధించి నేచరల్ స్టార్ నాని చేసిన ప్రత్యేక విజ్ఞప్తిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. అభినందనలు తెలియజేశారు.

పాలమూరుకు ఉపశమనం..

నీటి విడుదలకు కర్ణాటక గ్రీన్ సిగ్నల్..

అంతర్‌రాష్ట్ర జలాల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ బృందం..

కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో సమావేశం

మంత్రుల విజ్ఞప్తికి కర్ణాటక సీఎం అంగీకరించారు

నీటి విడుదలలో ఆలస్యం చేయకుండా వెంటనే చర్యలు

సీఎం రేవంత్‌రెడ్డి నిన్న తనకు ఫోన్ చేశారు

అసెంబ్లీలో ఉండటంతో రేవంత్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడలేకపోయా

కర్ణాటక సీఎం డీకే శివకుమార్

ఇంటర్నెట్ డెస్క్, అన్వేషనేత్రం ప్రతినిధి

: తెలంగాణలోని జూరాల ప్రాజెక్టుకు నీటి విడుదలకు కర్ణాటక సర్కార్ అంగీకారం తెలిపింది. అల్మట్టి నుంచి మూడు టీఎంసీల నీటిని విడుదల చేసేందుకు కర్ణాటక సీఎం డీకే శివకుమార్ సానుకూలంగా స్పందించారు. అంతర్‌రాష్ట్ర జలాల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ బృందం.. కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో సమావేశం అయ్యారు. ఈ భేటీలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు జి. మధుసూదన్ రెడ్డి, మేఘరెడ్డి ఉన్నారు. ఎల్‌నినో పరిస్థితుల సీఎం అంగీకరించారు. నీటి విడుదలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆ రాష్ట్ర అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. నీటి విడుదలలో ఆలస్యం చేయకుండా వెంటనే చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. కాగా, సీఎం రేవంత్‌రెడ్డి నిన్న తనకు ఫోన్ చేశారని తెలంగాణ ప్రజాప్రతినిధులకు డీకే శివకుమార్ వెల్లడించారు. తాను అసెంబ్లీలో ఉండటంతో రేవంత్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడలేకపోయానని డీకే వివరించారు. తిరిగి కాల్ చేసి చాలాసేపు మాట్లాడుకున్నామని చెప్పుకొచ్చారు. రెండు రాష్ట్రాలు

నేపథ్యంలో ఆల్మట్టి నుంచి జూరాలకు నీటిని విడుదల చేయాలని ఇప్పటికే మంత్రులు వినతిపత్రం సమర్పించిన విషయం తెలిసిందే. ఉమ్మడి పాలమూరు జిల్లాలో నీటి ఎద్దడి, పంటల ప్రస్తుత పరిస్థితులు వంటి అంశాలను డీకే శివకుమార్‌కు మంత్రులు వివరించారు. మానవతా దృక్పథంతో పాలమూరు ప్రజలకు సాగు, తాగునీటిని విడుదల చేయాలని మంత్రులు, ఎమ్మెల్యేలు కోరారు. మంత్రుల విజ్ఞప్తికి కర్ణాటక సమన్వయంతో పనిచేస్తే రైతుల అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు వెళ్లవచ్చని పేర్కొన్నారు. వీలైనంత త్వరగా తెలంగాణకు నీటిని విడుదల చేస్తామని కర్ణాటక ఇరిగేషన్ అధికారులు చెప్పారు. కర్ణాటక ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంపై తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు హర్షం వ్యక్తం చేశారు.

ఎన్నికల కమిషన్‌లో విభేదాలపై దుమారం.. ఖండించిన ఈసీ

ఇంటర్నెట్ డెస్క్:

కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ)లో విభేదాలు తలెత్తాయన్న వార్తలు దుమారం రేపుతున్న నేపథ్యంలో.. ఎన్నికల సంఘం వర్గాలు స్పందించాయి. ఆ ఆరోపణల్ని ఖండిస్తూ.. ఎన్నికల కమిషనర్ల మధ్య ఎలాంటి అధికారిక విభేదాలూ లేవని తెలిపాయి. కమిషనర్లు చేసిన కొన్ని పరిశీలనలను మాత్రమే అధికారులు పరిశీలించారని పేర్కొన్నాయి. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ సహా ఈసీలు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి అభిప్రాయాలతోనే అన్ని నిర్ణయాలు తీసుకుంటున్నట్లు వెల్లడించాయి. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ(సర్) సహా అన్ని నిర్ణయాలూ ముగ్గురు కమిషనర్ల ఆమోదంతో, ఏకాభిప్రాయంతోనే జరిగాయని స్పష్టం చేశాయి. ఈ కమిషన్‌లో ఏదైనా అంశంపై ఇద్దరు సభ్యులు ఏకాభిప్రాయానికి వస్తే మెజారిటీ నిర్ణయం అమలయ్యే నిబంధన ఉన్నప్పటికీ.. 'సర్' సహా కీలక నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగానే తీసుకున్నట్లు ఆ వర్గాలు పేర్కొన్నాయి.కాగా.. ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి.. 10 నెలల్లో కనీసం 14 సార్లు కొన్ని నిర్ణయాలపై అభ్యంతరం వ్యక్తం చేసినట్టు ఓ ఆంగ్ల మీడియా కథనం పేర్కొంది. ముఖ్యంగా ఓటర్ల జాబితా, ఫారమ్-6లో మార్పులు, ఓటర్ల సమాచారాన్ని కేంద్రీకృతం చేయడం వంటి అంశాలపై వారు ప్రశ్నలు లేవనెత్తినట్లు తెలిపింది. ఓటర్ల నమోదు నిబంధన-1960లో సవరణలు చేయకుండా చట్టబద్ధమైన ఫారమ్‌లో మార్పులు చేయడం చట్టవిరుద్ధం, అనధికారికమని వారు పేర్కొన్నట్లు వెల్లడించింది. అభ్యంతరాలు ఉన్నప్పటికీ వాటిని సవరించలేదని తర్వాత వాటిని సంధు నమోదు చేశారని కూడా పేర్కొంది.

హానికర ఉత్పత్తుల ప్రచారంపై రాష్ట్రపతి ముర్ము కీలక వ్యాఖ్యలు

ఇంటర్నెట్ డెస్క్:

సినీ నటులు తమకున్న ప్రజాదరణను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఆరోగ్యానికి హాని కలిగించే ఉత్పత్తులను ప్రచారం చేసే ముందు వారు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలని సూచించారామె. అయితే.. ముర్ము వ్యాఖ్యలపై సామాజిక మాధ్యమాల్లో చర్చలు జోరందుకున్నాయి. హానికరమన్న ప్రొడక్ట్స్‌ను ప్రచారం చేయొద్దని చెబుతున్నప్పుడు.. వాటి తయారీ, విక్రయాలపై ప్రభుత్వాలు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పలువురు నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. కాగా.. నిన్న(మంగళవారం) 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల కార్యక్రమంలో భాగంగా.. రాష్ట్రపతి ముర్ము సినీ ప్రముఖులను ఉద్దేశించి మాట్లాడారు. ముఖ్యంగా యువత, పిల్లలపై సినీ తారలు చూపే ప్రభావాన్ని ప్రస్తావించారు. ప్రముఖుల మాటలు, చేతలు కోట్లాది మంది ప్రజల నిర్ణయాలను ప్రభావితం చేస్తాయన్న ఆమె.. వాటిని సమాజహితానికి మాత్రమే ఉపయోగించాలని సూచించారు. 'రియల్ స్టార్స్ వెలుగును పంచాలి.. చీకటిని కాదు' అన్న ఆమె వ్యాఖ్యలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆరోగ్యానికి హాని కలిగించే ఉత్పత్తులకు ప్రచారకర్తలుగా వ్యవహరించడానికి ముందు వారు సామాజిక బాధ్యతను గుర్తుంచుకోవాలని ఆమె పరోక్షంగా సూచించారు. అయితే.. రాష్ట్రపతి వ్యాఖ్యలకు పలువురు మద్దతు తెలుపగా.. మరి కొందరు సోషల్ మీడియా వేదికగా ప్రశ్నలు లేవనెత్తారు. ముఖ్యంగా చిన్నారులు, యువతపై సినీ తారల ప్రభావం ఎక్కువగా ఉంటుందని, అందువల్ల ప్రముఖుల ప్రకటనల విషయంలో కాస్త జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని కొందరు పేర్కొన్నారు. అసలు సమస్య సెలబ్రిటీల ప్రచారంతోనే ముగిసిపోదని ఇంకొందరు కామెంట్ చేశారు. ఒక ప్రొడక్ట్ ఆరోగ్యానికి హానికరమని ప్రభుత్వం భావిస్తే.. దాని తయారీ, అమ్మకాలను ఎందుకు నిషేధించడం లేదని వారు నిలదీశారు.

పీఓకేలో మారణ హోమంపై దర్యాప్తు జరగాలి..

ఐరాసాలో పాక్‌ను ఎండగట్టిన కశ్మీరీ యువతి

ఇంటర్నెట్ డెస్క్:

పీఓకేలో సామాన్య పౌరుల్ని పాక్ దళాలు అన్యాయంగా పొట్టన పెట్టుకుంటున్నాయని ఓ కశ్మీరీ యువతి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మారణహోమంపై స్వతంత్ర దర్యాప్తు జరగాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాద బాధితుల కోసం పనిచేసే ఏటీవీకే సంస్థ తరఫున తస్లీమా అఖ్తర్ జెనీవాలోని ఐక్యరాజ్య సమితి మానవహక్కుల మండలి 63వ సమావేశంలో తాజాగా ప్రసంగించారు. తమ కనీస హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న పౌరుల్ని పాక్ దళాలు చంపేస్తున్నాయని మండిపడ్డారు. ఈ మధ్య కాలంలో పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో జాయింట్ ఆవామీ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శాంతియుత నిరసనలు జరుగుతున్నాయని ఆమె మానవ హక్కుల మండలి దృష్టికి తీసుకెళ్లారు. ఆర్థిక సమస్యల పరిష్కారానికి, తమ హక్కుల సాధనకు ఆవామీ యాక్షన్ కమిటీతో పాటు ఇతర పౌర సంస్థలు నిరసనలు చేపడుతున్నాయని తెలిపారు. తమ హక్కుల

కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిని పాక్ భద్రతా దళాలు కాల్చి చంపుతున్నాయని ఆరోపించారు. 'వందల మంది కార్యకర్తలను పాక్ దళాలు కాల్చి చంపాయి. కీలక నేతలను నిర్బంధించాయి. ఇంటర్నెట్ సేవలను కూడా నిలిపివేశారు. అక్కడి రాజకీయ అస్థిరతకు, ప్రజల అసంతృప్తికి ఈ ఘటనలు అద్దం పడుతున్నాయి' అని ఆమె అన్నారు.పీఓకేలో పౌరులకు తమ గొంతు వినిపించే స్వేచ్ఛ లేకుండా పోయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో యూఎన్ మానవ హక్కుల మండలి తక్షణం జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. 'ఈ దారుణాలపై నిష్పాక్షిక దర్యాప్తు జరపాలి. ప్రతి మరణం వెనకున్న నేపథ్యం, ఇతర వివరాలను అందరికీ తెలియజేయాలి' అని ఆమె డిమాండ్ చేశారు. పాక్ పాలకుల వైఫల్యాలను కూడా ఆమె ఈ సందర్భంగా ఎండగట్టారు. 'భారత్‌లోని జమ్మూకశ్మీర్‌లో నైపుణ్యాలు మొదలు అన్ని కోణాల్లో అభివృద్ధి జరుగుతోంది. స్థానిక వ్యాపారులకు అవకాశాలు పెరిగాయి., స్మార్ట్ సిటీలు, గ్రామీణ మౌలిక వసతుల కల్పనతో అభివృద్ధిని మరింత వేగవంతమైంది' అని ఆమె చెప్పారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది.. రాష్ట్రంలో కరెంట్ పోయింది: కేటీఆర్

హైదరాబాద్,

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది.. రాష్ట్రంలో కరెంట్ పోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే కరెంట్ ఉండదని తాము ముందే చెప్పామని ఆయన గుర్తు చేశారు. తాము అప్పుడు చెప్పిందే ప్రస్తుతం జరుగుతోందని అన్నారు. బుధవారం హైదరాబాద్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. విద్యుత్ కోతలతో ప్రజలు అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజులో కనీసం 6 గంటలు కూడా విద్యుత్ సరఫరా ఉండట్లేదని పేర్కొన్నారు. ఇది ఎల్‌నినో ఎఫెక్ట్ కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రభావమని వ్యంగ్యంగా అన్నారు.థర్మల్ పవర్ స్టేషన్లకు బొగ్గు కూడా ఇవ్వలేక పోతున్నారంటూ రేవంత్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో 1980లో ఫొటో ట్రెండ్ నడుస్తుంటే.. తెలంగాణలో మాత్రం 1980 నాటి పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో విద్యుత్ సమస్యపై అధిక దృష్టి పెట్టామని గుర్తు చేశారు. వ్యవసాయం, పరిశ్రమలకు 24 గంటల విద్యుత్ ఇచ్చామని వివరించారు. విద్యుత్ అంశంపైనే తమ మలి దశ ఉద్యమం నడిచిందని చెప్పారు. అద్భుతమైన విద్యుత్ వ్యవస్థను బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ రూపొందించారని ఈ సందర్భంగా ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు.

వికారాబాద్‌లో దారుణం.. చిన్నారులతో అసభ్యంగా ప్రవర్తించిన టీచర్..

వికారాబాద్,

పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఓ ఉపాధ్యాయుడిపై తీవ్ర ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. పాఠశాలలో చదువుతున్న ఓ బాలికతో టీచర్ అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు రావడంతో ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. టీచర్ ప్రవర్తనతో ఇబ్బందికి గురైన బాలిక ఈ విషయాన్ని సంరక్షుల దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. దీంతో వారు పరిగి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు సదరు ఉపాధ్యాయుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలుస్తోంది. బాలిక నుంచి.. ఆమె సంరక్షుల నుంచి వివరాలు సేకరిస్తూ ఘటనకు సంబంధించిన పూర్తి అంశాలను పోలీసులు ఆరా తీస్తున్నారు.ఇదిలా ఉండగా.. సదరు ఉపాధ్యాయుడు గతంలోనూ విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు ఉన్నాయని సంరక్షులు చెబుతున్నట్లు సమాచారం. దీంతో ఈ వ్యవహారంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. పరిగి సర్కిల్ పరిధిలో వరుసగా విద్యార్థినులకు సంబంధించిన ఇలాంటి ఘటనలు వెలుగులోకి రావడం ఆందోళన కలిగిస్తోంది. నిన్న దోమ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ ఘటన వెలుగులోకి రాగా.. తాజాగా పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలో మరో ఘటన బయటపడింది. పాఠశాలల్లో చిన్నారుల భద్రతపై తల్లిదండ్రులు, సంరక్షుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ కేసులో పోలీసుల దర్యాప్తు పూర్తయిన తర్వాత మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

ఎన్నికల సంఘంపై ప్రియాంక, రాహుల్, ఖర్గే ఘాటు వ్యాఖ్యలు

ఢిల్లీ,

ఎన్నికల నిష్పాక్షికతపై రాజకీయ రచ్చ పీక్ స్టేజ్‌కి చేరింది. తాజాగా ఓ ప్రముఖ ఆంగ్ల దినపత్రిక ప్రచురించిన కథనం ఆధారంగా కాంగ్రెస్ అగ్రనేతలు ఎన్నికల సంఘం మీద తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. జుజ× పనితీరుపై మండిపడుతున్నారు. కేరళలోని మలప్పురం జిల్లా నిలంబూరులో మీడియా సమావేశంలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ మాట్లాడుతూ.. ఎన్నికలు పారదర్శకంగా జరగకపోతే ప్రజాస్వామ్యానికి అర్థమే లేదని, ఎన్నికల్లో అక్రమాలు జరగడానికి ఎన్నికల సంఘం సహకరిస్తే అది ప్రజాస్వామ్యంపై జరిగే తీవ్రమైన దాడి అని ఆమె పేర్కొన్నారు.ఎన్నికల కమిషనర్లకు ఈ అక్రమాల గురించి తెలిసి కూడా అనుమతిస్తుంటే, అది తీవ్రమైన 'దేశద్రోహ చర్య' క్రిందికే వస్తుందని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన ఒక వీడియో తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.ఓటు చోరీ అనేది భారత ప్రజలకు, రాజ్యాంగానికి వ్యతిరేకంగా జరిగే నేరమని కాంగ్రెస్ అధ్యక్షులు ఖర్గే అన్నారు.

ఈసీ నియామక చట్టంపై సుప్రీంలో భిన్న తీర్పులు

ఢిల్లీ,

కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (జజుజ), ఇతర ఎన్నికల కమిషనర్ల (జుజ) నియామకానికి సంబంధించిన 2023 కొత్త చట్టం చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో భిన్న తీర్పు (రాజూశ్రీఢ్ ఎవతీఐఅఖ్) వెలువడింది. ఈ పిటిషన్లను విస్తృత రాజ్యాంగ ధర్మాసనానికి (జశీఅర్ఙబ్ఆశీఅ దీవఅఛ్ష్ర) పంపాలనే అంశంపై ఇద్దరు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం ఏకీభవించలేకపోయింది. ఈ కేసును విచారించిన జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఎస్.సి. శర్మలతో కూడిన ధర్మాసనం కేసును విస్తృత ధర్మాసనానికి నివేదించాలా వద్దా అనే అంశంపై చెరో అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ వేర్వేరు ఉత్తర్వులు జారీ చేశారు.జస్టిస్ దీపాంకర్ దత్తా ఆవేదన: సంస్థాగత ఐక్యత దృష్ట్యా ఈ అంశంపై ధర్మాసనం ఏకగ్రీవ తీర్పు ఇచ్చి ఉంటే బాగుండేదని ఆయన విచారం వ్యక్తం చేశారు. అభిప్రాయ భేదాలు తలెత్తడం వల్లే సుదీర్ఘమైన ఉత్తర్వులు రాయాల్సి వచ్చిందని పేర్కొన్నారు.

పాలకులు చట్టానికి లోబడి ఉండాలి

తీర్పు సందర్భంలో జస్టిస్ దీపాంకర్ దత్తా కొన్ని సంచలన, కీలక వ్యాఖ్యలు చేశారు. 'పాలకులు చట్టానికి లోబడి ఉండాలి.. వారెవరూ చట్టానికి అతీతులు కారు' అని స్పష్టం చేశారు. వ్యక్తుల ఇష్టాయిష్టాలు లేదా అభీష్టం ప్రకారం కాకుండా, రాజ్యాంగం, చట్టాల పరిధిలోనే పరిపాలన సాగాలని ఉద్ఘాటించారు.

కొలీజియం వ్యవస్థపై స్పష్టత

జడ్జీల నియామకం, కొలీజియం వ్యవస్థపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని సుప్రీంకోర్టు ఈ సందర్భంగా తీవ్రంగా ఖండించింది.'జడ్జీలే తమ సహచర జడ్జీలను నియమించుకుంటున్నారు' అనే వార్తలు లేదా ప్రచారం తీవ్ర అసత్యమని తేల్చిచెప్పింది. అభ్యర్థుల పరిశీలన, ఎంపిక విధానంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఇంటెలిజెన్స్ బ్యూరో (×దీ), ఇతర నిఘా వర్గాల పాత్ర ఎంతో స్పష్టంగా ఉంటుందని వివరించింది.

'ది ప్యారడైజ్' కోసం నాని ప్రత్యేక విజ్ఞప్తి.. సీఎం రేవంత్ స్పందన ఇదే

హైదరాబాద్,

'ది ప్యారడైజ్' సినిమాకు సంబంధించి నేచరల్ స్టార్ నాని చేసిన ప్రత్యేక విజ్ఞప్తిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. భద్రతా మార్గదర్శకాలను గౌరవించినందుకు నానికి అభినందనలు తెలియజేశారు. యువ తెలంగాణ దర్శకుడు ఓదెల శ్రీకాంత్‌కు ప్రశంసలు కురిపించారు. ప్రజా భద్రత, జనసమూహ నియంత్రణకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తును పరిశీలించిన అనంతరం పోలీసులు నిర్ణయం తీసుకుంటారని ఎక్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి పోస్ట్ చేశారు.కాగా.. నేచురల్ స్టార్ నాని నటించిన 'ది ప్యారడైస్' సినిమా ఈనెల 23న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో 'ది ప్యారడైజ్' ప్రీమియర్ షో సందర్భంగా ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని ఓ థియేటర్‌కు వెళ్లి ప్రేక్షకులతో కలిసి చూసేందుకు అనుమతి ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డిని నాని కోరారు. అమల్లో ఉన్న అన్ని అవసరమైన ప్రోటోకాల్స్, భద్రతా మార్గదర్శకాలను తప్పకుండా పాటిస్తామని చెప్పారు. ప్రజల భద్రతకే తమ తొలి ప్రాధాన్యమని, తన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకోవాలని నాని కోరారు.

చర్చలు విఫలం...

ఐదు రోజులు బ్యాంకులు బంద్!

సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు మూడు రోజుల సమ్మె

న్యూఢిల్లీ

దేశవ్యాప్తంగా బ్యాంకింగ్ సేవలకు మరోసారి అంతరాయం ఏర్పడనుంది. బ్యాంకు యూనియన్లు, ప్రభుత్వ ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు విఫలం కావడంతో, యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్బీయూ దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చింది. ఫలితంగా సెప్టెంబర్ చివరి వారంలో వరుసగా ఐదు రోజుల పాటు బ్యాంకులు మూతపడనున్నాయి. వారానికి ఐదు రోజుల పనిదినాలు, ఇతర పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ బ్యాంకు సంఘాలు కొంతకాలంగా నిరసనలు తెలుపుతున్నాయి. ఈ క్రమంలో ఆర్థిక శాఖ సూచన మేరకు మంగళవారం డిప్యూటీ లేబర్ కమిషనర్తో జరిపిన చర్చలు ఫలప్రదం కాలేదు.

గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, అన్వేషనేత్రం సెప్టెంబర్ 23:

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు,13,17,18 వార్డులో ప్రతిష్టించిన వినాయక స్వామి వారి పూజా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ లింగాల వెంకన్న మాజీ నకేరేకల్ ఎంపీపీ బిఎంఎస్ నల్లగొండ జిల్లా కన్వీనర్, అనేకమంది ప్రజలు,నాయకులు కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు.

గణనాధుని ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

ప్రభుత్వం విప్,ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్,అన్వేషనేత్రం సెప్టెంబర్ 23:

నకిరేకల్ నియోజకవర్గం కేతేపల్లి మండల కేంద్రంలో పలు వినాయక మండపాలను దర్శించుకున్న ఎమ్మెల్యే వేముల వీరేశం...గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కేతేపల్లి మండల కేంద్రంలోని 2, 3, 4, 5, 6, 7, 8వ వార్డుల్లో ప్రతిష్టించిన వినాయక విగ్రహాల వద్ద ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలందరికీ శ్రీ వినాయక స్వామివారి ఆశీస్సులు లభించాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ వార్డుల గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు, కబ్జాదారులకు కొమ్ముకాస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

ఆర్డీవోకు వినతి – సామాజికవేత్త ముడి. మార్టిన్

మేడ్చల్,అన్వేషనేత్రం సెప్టెంబర్ 23:

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి మండల తాసిల్దారు నిర్లక్ష్యం వలన ప్రభుత్వ స్థలము అన్యాక్రాంతము విషయమై. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి మండల పరిధిలోని సర్వేనెంబర్ 103 లో నీ ప్రభుత్వ స్థలం గత నాలుగు ఐదు సంవత్సరాల నుండి అన్యాక్రాంతం అవుతున్న చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న మేడిపల్లి ఎమ్మార్వో గావచ్చినటువంటి ప్రతి ఒక్క ఎమ్మార్వో ప్రతి ఒక్క ఆర్.ఐ సంబంధిత సిబ్బందితోపాటు అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నటువంటి వారికి సహకరిస్తున్నారని వారి పైన విచారణ జరిపించాలని మనవి 2002లో ఇచ్చిన పట్టాలను 2021 నుండి 2026 వరకు ఇంకా కొనసాగుతున్నాయి.2002లో ఇచ్చిన పట్టాలు దాని

కాలపరిమితి దాదాపుగా ఒక సంవత్సరం ఉంటుంది అలాంటిది 24 సంవత్సరాల తర్వాత కాలం చెల్లిన పట్టాలకు డబ్ల్యూ పి నెంబర్లు తెచ్చుకొని య దేచ్చగా నిర్మాణాలు జరుగుతుంటే వచ్చిన ప్రతి ఎమ్మార్వోకు ఫిర్యాదు చేస్తుంటే నేను ఉన్నప్పుడు జరగడం లేదు నాకన్నా ముందు జరిగిన వాటికి నేనేలా బాధ్యుణ్ణి అవుతానని తప్పించుకుంటూ కాలయాపన చేసుకుంటూ అక్రమ నిర్మాణదారులకు సహకరిస్తున్న ఎమ్మార్వో పైన విచారణ జరిపించి ప్రభుత్వ స్థలాన్ని కాపాడి ప్రజాప్రయోజనాల నిమిత్తమై భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా ప్రభుత్వ స్థలాన్ని కాపాడుతారని మీపై పూర్తి విశ్వాసంతో తమరికి మనవి చేస్తున్నాను అదేవిధంగా అక్రమ నిర్మాణదారులను 24 సంవత్సరాల నుండి మీరు ఇల్లు నిర్మించుకోకుండా ఇంతకాలం ఎందుకు కా లయాపన చేశారని అడగకుండా వాళ్లకు తగిన సలహాలు సహకారాలు అందించడం వల్లనే ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతమవుతున్నాయి కనుక సంబంధిత మేడిపల్లి ఎమ్మార్వో,ఆర్ఐ రాకేష్ పైన విచారణ జరిపించి అసలు ఈ పట్టాలు ఇంత కాలము ఎక్కడున్నాయి 24 సంవత్సరాల తర్వాత బయటికి ఎలా వచ్చాయి దీనికి కారకులు ఎవరు విచారణ జరిపించి ఎమ్మార్వో ఆర్ఐ వీరిపైన పూర్తిస్థాయి విచారణ జరిపించి వీరి పైన చట్టపైనమైన చర్యలు తీసుకోవాలని తమరికి మనవి చేస్తున్నాను.

జూరాల నీటి విడుదలకు కృషి చేసిన మంత్రులకు రైతుల ఘన స్వాగతం

హైదరాబాద్,అన్వేషనేత్రం:

కర్ణాటక ముఖ్యమంత్రితో మాట్లాడి ఎగువ నుండి జూరాల ప్రాజెక్టుకు నీటి విడుదల జరిగేలా కృషి చేసిన రాష్ట్ర మంత్రులు వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే లు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మేఘారెడ్డి లకు రైతులు ఘన స్వాగతం పలికారు. శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న మంత్రులను రైతులు పూల బొకేలు అందజేసి, శాలువాలు కప్పి సత్కరించారు. జూరాల ప్రాజెక్టుకు నీటి విడుదల కోసం రైతుల తరఫున మంత్రులు చేసిన చొరవకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. సాగునీటి కోసం ఎదురుచూస్తున్న ఆయకట్టు రైతులకు నీరు అందేలా చర్యలు తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. రైతుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని వెంటనే స్పందించిన మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘనపూర్,అన్వేషనేత్రం :

రైతులు సంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయ రాబడి మార్గాలను అన్వేషించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సూచించారు.స్టేషన్ ఘనపూర్ మండలం రంగరాయగూడెం గ్రామంలో పిఎం కుసుమ్ పథకం కింద స్థానిక రైతు నెలమంచ అజయ్ రెడ్డి ఏర్పాటు చేసిన 2 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు ముఖ్య అతిథిగా హాజరై సోలార్ ప్లాంట్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రసాయన రహిత ఇంధనానికి, సౌర విద్యుత్‌కు పెద్దపీట వేస్తున్నాయని తెలిపారు. బంజరు భూములు లేదా

తక్కువ సాగు విస్తరణ ఉన్న ప్రదేశాల్లో ఈ తరహా ప్రాజెక్టులు ఏర్పాటు చేయడం ద్వారా రైతులు విద్యుత్ సంస్థలకు విద్యుత్ విక్రయించి స్థిరమైన ప్రత్యామ్నాయ ఆదాయం పొందవచ్చని అన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి విద్యుత్ ఉత్పత్తి

యూనిట్లు రావడం అభినందనీయమన్నారు. ధైర్యంతో ముందుకొచ్చి ప్లాంట్ నెలకొల్పిన రైతు అజయ్ రెడ్డిని ఎమ్మెల్యే గారు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, స్థానిక నాయకులు,విద్యుత్ శాఖ అధికారులు,రైతులు పాల్గొన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

ఒంటరితనం.. లాభసాటి వ్యాపారం

ఒంటరితనం వ్యాపారంలో అత్యంత లాభదాయకమైన, సున్నితమైన భాగంగా రహస్య డేటింగ్ యాప్‌లు అవతరించా యి. గ్లీడెన్, ప్యూర్, ఆష్లే మ్యాడిసన్ వంటి ప్రైవేట్ వేదికలు వినియోగదారుల అనామకతను ఆసరాగా చేసుకుని కోట్ల రూపాయలు ఆర్జిస్తున్నాయి. ఉదాహరణకు, ఎక్స్‌ట్రా- మారిటల్ డేటింగ్ యాప్ 'గ్లీడెన్' ఒక్క భారత్‌లోనే ఏకంగా 40 లక్షల (4 మిలియన్లు) వినియోగదారుల మైలురాయిని దాటింది. ఇందులో హైదరాబాద్ (17%), బెంగళూరు (18%), ఢిల్లీ, ముంబై నగరాలు ప్రధాన పాత్ర పోషిస్తుండగా, మహిళల నమోదులో 148 శాతం వృద్ధి నమోదవడం గమనార్హం. సాధారణ డేటింగ్ యాప్‌లలో వినియోగదారుడి సగటు వార్షిక రాబడి 15 నుంచి 20 డాలర్లు ఉంటే, ఈ రహస్య యాప్‌లలో ఇది ఏకంగా 50 డాలర్లు (రూ. 4,200 పైగా) దాటుతోంది. పే-పర్-మెసేజ్, చాటింగ్ క్రెడిట్లు, ప్రైవేట్ ఫిల్టర్ల పేరిట ఈ కంపెనీలు శరవేగంగా లాభాలు ఆర్జిస్తున్నప్పటికీ, కుటుంబ వ్యవస్థల్లో అశాంతి, బ్లాక్ మెయి లింగ్ మోసాలకు ఇవి దారితీస్తున్నాయి. సాంకేతిక పరిజ్ఞానం మనుషులను ప్రపంచానికి అనుసంధానించామని చెబుతున్న ప్పటికీ, క్షేత్రస్థాయిలో అది తీవ్రమైన ఏకాంతాన్ని, సామాజిక దూరాన్ని వదిలిపెట్టింది. జీవితంలో ఏకాంతం అనేది కేవలం ఒక వ్యక్తిగత మానసిక వేదన మాత్రమే కాదు, అది ఆధునిక డిజిటల్ యుగంలో వందల బిలియన్ డాలర్ల టర్నోవర్‌తో వర్ధిల్లుతున్న అత్యంత



లాభదాయకమైన 'లోన్లీనెస్ ఎకానమీ' (ఒంటరితనం ఆధారిత ఆర్థిక వ్యవస్థ) గా అవతరించింది. క్రమబద్ధమైన శారీరక క్షీణత, హృద్రోగాలు, తీవ్రమైన కుంగుబాటు (డిప్రెషన్), సోషల్ యాంగ్జయిటీకి దారితీస్తున్న ఈ ఏకాంతాన్ని ప్రపంచ ఆరోగ్య నిపుణులు తీవ్రమైన ముప్పుగా హెచ్చరిస్తున్నారు. రోజుకు 15 సిగరెట్లు తాగడం వల్ల శరీరానికి కలిగేంత నష్టం సుదీర్ఘకాలపు ఒంటరితనం వల్ల జరుగుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ విశ్లేషిస్తుండగా, మనుషుల్లోని ఈ భావోద్వేగ రహిత ఖాళీ తనాన్నే డిజిటల్ వేదికలు, సామాజిక మాధ్యమాలు తమ ప్రధాన పెట్టుబడిగా మార్చుకుని ప్రపంచవ్యాప్తంగా వేల కోట్లు కొల్లగొడుతున్నాయి. రైతు భరోసాకు డ్రోన్ టెక్నాలజీ మనుషుల నిశ్శబ్దాన్ని, ఏకాంతాన్ని నిరంతరం సొమ్ము చేసుకోవడంలో బిగ్ టెక్ సంస్థలు ముందు వరసలో ఉన్నాయి. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్ వంటి సామాజిక మాధ్యమాలు తమ అల్గారిథమ్‌ల ద్వారా వినియోగదారులను గంటల తరబడి స్క్రీన్‌లపై ఉంచుతూ 'అటెన్షన్ ఎకానమీ'ని నడుపుతున్నాయి. మెటా సంస్థ ఏడాదికి సుమారు 130 బిలియన్ డాలర్లకు (సుమారు రూ. 10.8 లక్షల కోట్లు) పైగా ప్రకటనల రాబడిని పొందుతుండగా, మానవ అనుబంధాల కోరికను ఆసరాగా చేసుకుని 'మ్యాచ్ గ్రూప్' ఏడాదికి 3.4 బిలియన్ డాలర్లు (సుమారు రూ. 28 వేల కోట్లు), 'బంబుల్' 1 బిలియన్ డాలర్ల వార్షిక రాబడి సాధిస్తున్నాయి. ఇందుకు తోడు 'క్యారెక్టర్ ఎఐ' , 'రెప్లికా' వంటి కంపెనీలు చాట్‌బాట్‌లను అందుబాటులోకి తెచ్చి మిలియన్ల మంది ఒంటరి వినియోగదారులను ఆకట్టుకుంటున్నాయి. పారాసోషల్ సంబంధాల ద్వారా 'ఓన్లీఫ్యాన్స్' ఏటా 6.6 బిలియన్ డాలర్ల లావాదేవీలను నమోదు చేస్తూ, 1.3 బిలియన్ డాలర్ల (రూ. 10,800 కోట్లు) నికర ఆదాయాన్ని ఆర్జిస్తోంది. పరిమితులను దాటి, ఆఫ్‌లైన్‌లో నేరుగా కలవాలనే తపనతో భారత్‌లోని హైదరాబాద్, బెంగళూరు, ముంబై వంటి ఐటి నగరాల్లో 'లెట్స్ సోషలైజ్' భావన కొత్త వ్యాపార రంగానికి ఊపిరి పోసింది. ద్వితీయ శ్రేణి నగరాల నుంచి వచ్చి మెట్రోలలో పనిచేస్తున్న ఐటి ఉద్యోగులు, యువతను అపరిచితులతో కలిపే ఆఫ్‌లైన్ మీటప్ యాప్‌లు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. వారాంతాల్లో అపరిచితులను ఒకే టేబుల్‌పైకి తెచ్చి డిన్నర్ మీటప్‌లు నిర్వహించే 'టైమ్‌లెఫ్ట్', స్పోర్ట్ డిస్కవరీ వేదిక 'ప్లేయో', 'మీటప్', 'బంబుల్ బిఎఫ్‌ఎఫ్' వంటి యాప్‌లు భారీగా వృద్ధి చెందుతున్నాయి. ఈ ప్లాట్‌ఫామ్‌లు సబ్‌స్క్రిప్షన్ల ద్వారానే కాకుండా, స్థానిక రెస్టారెంట్లు, కేఫ్‌లతో ఒప్పందాలు కుదుర్చుకుని ఒక్కో వ్యక్తి నుంచి ఈవెంట్‌కు రూ. 500 నుంచి రూ. 2,000 వరకు వసూలు చేస్తూ పటిష్టమైన రాబడి నమూనాను అమలు చేస్తున్నాయి. కల్ట్' వచ్చేది అప్పుడే ఈ ఒంటరితనం వ్యాపారంలో అత్యంత లాభదాయకమైన, సున్నితమైన భాగంగా రహస్య డేటింగ్ యాప్‌లు అవతరించాయి. గ్లీడెన్, ప్యూర్, ఆష్లే మ్యాడిసన్ వంటి ప్రైవేట్ వేదికలు వినియోగదారుల అనామకతను ఆసరాగా చేసుకుని కోట్ల రూపాయలు ఆర్జిస్తున్నాయి. ఉదాహరణకు, ఎక్స్‌ట్రా- మారిటల్ డేటింగ్ యాప్ 'గ్లీడెన్' ఒక్క భారత్‌లోనే ఏకంగా 40 లక్షల (4 మిలియన్లు) వినియోగదారుల మైలురాయిని దాటింది. ఇందులో హైదరాబాద్ (17%), బెంగళూరు (18%), ఢిల్లీ, ముంబై నగరాలు ప్రధాన పాత్ర పోషిస్తుండగా, మహిళల నమోదులో 148 శాతం వృద్ధి నమోదవడం గమనార్హం. సాధారణ డేటింగ్ యాప్‌లలో వినియోగదారుడి సగటు వార్షిక రాబడి 15 నుంచి 20 డాలర్లు ఉంటే, ఈ రహస్య యాప్‌లలో ఇది ఏకంగా 50 డాలర్లు (రూ. 4,200 పైగా) దాటుతోంది. పే-పర్-మెసేజ్, చాటింగ్ క్రెడిట్లు, ప్రైవేట్ ఫిల్టర్ల పేరిట ఈ కంపెనీలు శరవేగంగా లాభాలు ఆర్జిస్తున్నప్పటికీ, కుటుంబ వ్యవస్థల్లో అశాంతి, బ్లాక్ మెయిలింగ్ మోసాలకు ఇవి దారితీస్తున్నాయి. సాంకేతిక పరిజ్ఞానం మనుషులను ప్రపంచానికి అనుసంధానించామని చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అది తీవ్రమైన ఏకాంతాన్ని, సామాజిక దూరాన్ని వదిలిపెట్టింది. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు మానవ ఉద్వేగ బలహీనతను కోట్లాది డాలర్ల వ్యాపార నమూనాగా మార్చుకుని లాభపడుతుండగా, సామాజిక అనుబంధాల లోపం తో మనుషులు మానసిక, ఆర్థిక నష్టాలను మూటగట్టుకుంటున్నారు. సమాజంలో ఆత్మీయమైన మానవ బంధాలు పునరుదరణకానంత వరకు ఈ 'ఒంటరితనం ఆధారిత ఆర్థిక వ్యవస్థ' మరిన్ని కొత్త రూపాల్లో విస్తరిస్తూనే ఉంటుంది.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లాభాలు 23 శాతం వృద్ధి

ముంబయి :

ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బిఒఎం) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో 23 శాతం

వృద్ధితో రూ.1,633 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. మొండి బాకీలు తగ్గడంతో పాటుగా నికర వడ్డీ ఆదాయం పెరగడంతో మెరుగైన ఫలితాలను నమోదు చేయగలిగింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1,327 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.6,017 కోట్లుగా ఉన్న వడ్డీ ఆదాయం.. గడిచిన క్యూలో రూ.7,128 కోట్లకు పెరిగింది. 2025 సెప్టెంబర్ ముగింపు నాటికి బిఒఎం స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎ) 1.72 శాతానికి పరిమితమయ్యాయి. గతేడాది ఇదే సమయం నాటికి 1.84 శాతం జిఎన్‌పిఎ నమోదయ్యింది. నికర నిరర్థక ఆస్తులు 0.2 శాతం నుంచి 0.18 శాతానికి తగ్గాయి.

రెండో రోజూ మార్కెట్లకు నష్టాలు

ముంబయి :

చైనా, అమెరికా మధ్య నెలకొన్న నూతన వాణిజ్య ఆందోళనలు, టారిఫ్‌ల పెంపు భయాలు మార్కెట్లను ఒత్తిడికి గురి చేస్తోన్నాయి. భారత ఆర్థిక వ్యవస్థలోనూ ఎలాంటి సానుకూల అంశాలు కానరాకపోవడంతో ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గ చూపడంతో వరుసగా రెండో రోజూ సూచీలు నష్టాలను చవి చూశాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 297 పాయింట్లు లేదా 0.36 శాతం పతనమై 82,030కు పడిపోయింది. అదే బాటలో ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 81.85 పాయింట్లు లేదా 0.32 శాతం నష్టంతో 25,145 వద్ద ముగిసింది. బిఎస్‌ఇలో బజాజ్ ఫినాన్స్, ట్రెంట్, టాటా స్టీల్, బిఇఎల్ సూచీలు అధిక నష్టాలను చవి చూడగా.. టెక్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంక్, పవర్ గ్రిడ్, హెచ్‌యుఎల్ సూచీలు లాభాలను ఆర్జించిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. మిడ్‌క్యాప్ సూచీ 0.75 శాతం, స్మాల్ క్యాప్ 0.89 శాతం చొప్పున నష్టపోయాయి.

రెండు అమెరికా కంపెనీలకు భారత సంతతి సిఇఒల నియామకం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ల శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు. రెండో కంపెనీ చికాగో %ళొరి% ముంబై: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా

చందా తెలంగాణ వార్తలు వీడియో వార్తలు సేవ ఆంధ్రప్రదేశ్ వార్తలు ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ వార్తల వీడియోలు స్థానిక టూర్ ప్యాకేజీలు టిమొబైల్ సిఇఒగా శ్రీనివాస్ ఐఐఎం అహ్మదాబాద్ ఆలుమ్నస్ గోపాలన్, ప్రస్తుతం టిమొబైల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. 2020 నుండి కంపెనీని నడిపించిన మైక్ సీవర్ట్, కొత్తగా రూపొందించిన వైస్ చైర్మన్ స్థానంలోకి మారుతున్నారు. టిమొబైల్ తదుపరి సిఇఒగా బాధ్యతలు చేపట్టడం గౌరవంగా భావిస్తున్నానని గోపాలన్ లింక్డ్ఇన్‌లో ప్రకటించారు. వినియోగదారులకు కొత్త రీతిలో సేవలందించడానికి సాహసోపేత మార్పులు చేయడం తనకెంతో ఇష్టమైందని అన్నారు. గోపాలన్ వృత్తి జీవితంలో అనేక దేశాలు, రంగాలలో పనిచేసిన అనుభవం ఉంది. హిందుస్తాన్ యూనిలివర్‌లో మేనేజ్‌మెంట్ ట్రైనీగా ప్రారంభించి, భారతి ఎయిర్‌టెల్, వోడాఫోన్, కాపిటల్ వన్, డాయ్చ్ టెలికాం వంటి కంపెనీల్లో సీనియర్ పాత్రలు నిర్వహించారు. జర్మనీలో మొబైల్ మార్కెట్ షేర్ రికార్డు సాధించి, ఫైబర్ నెట్‌వర్క్‌ను కోట్ల హోమ్‌లకు విస్తరించారు. టిమొబైల్‌లో 5జి, ఎఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కార్యక్రమాలను నడిపించారు. ఈ సందర్భంగా సీవర్ట్ మాట్లాడుతూ.. గోపాలన్‌ను అత్యంత నై పుణ్యవంతుడు,

అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ల శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు.

రెండో కంపెనీ చికాగో కేంద్రంగా ఉన్న బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్, దీనికి రాహుల్ గోయల్ (49) అక్టోబర్ 1 నుండి కొత్త సిఇఒగా బాధ్యతలు స్వీకరించనున్నారు. - 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మరిన్ని కనుగొనండి సాంకేతిక గాడ్జెట్లు ప్రభుత్వ ఉద్యోగాలకు కోచింగ్ ఈ-పేపర్ చందా ఈ-పేపరు అద్భుత అవగాహనతో ఉన్న వ్యక్తి అని పేర్కొన్నారు. %గాశ్రీంశీ =ఖు౧% - 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మోల్సన్ కూర్స్ సిఇఒగా రాహుల్ అమెరికాలో బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్ రాహుల్ గోయల్‌ను అక్టోబర్ 1 నుండి నూతన అధ్యక్షుడు, సిఇఒగా నియమించింది. 49 ఏళ్ళ గోయల్, గేవిన్ హాటర్స్‌లే స్థానంలో బాధ్యతలు చేపడుతున్నారు. భారతీయుడైన గోయల్ మైసూర్‌లో ఇంజనీరింగ్ చదివి, డెన్వర్‌లో బిజినెస్ స్టడీస్ కోసం అమెరికాకు వెళ్లారు. గోయల్‌కు అమెరికా, బ్రిటన్, భారత్‌లో కూర్స్, మోల్సన్ బ్రాండ్లలో అనుభవం ఉంది. మోల్సన్ కూర్స్ బోర్డు చైర్మన్ డేవిడ్ కూర్స్ మాట్లాడుతూ, సిఇఒ వారసత్వ ప్రక్రియ తర్వాత రాహుల్ సరైన అనుభవం, విజన్ సంస్థ తదుపరి వృద్ధికి దోహదం చేస్తుందని స్పష్టమైందని అన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

రూపాయి చారిత్రాత్మక పతనం

డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

ముంబయి :

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గ చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.

అన్వేషనేత్రం

హైదరాబాద్ తరహాలో అన్ని రంగాల్లో వరంగల్ అభివృద్ధి

వరంగల్ అభివృద్ధిపై నిన్న రాత్రి అధికారులతో సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి...సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి..అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ..టెంపుల్ ఉ ఫారెస్ట్ టూరిజం..ఎయిర్‌పోర్ట్ రోడ్ కనెక్టివిటీ..ఆధునిక బస్ టెర్మినల్..ఔటర్ రింగ్ రోడ్డు.

శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

రూ.7 కోట్లతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు

అన్వేషనేత్రం,సూర్యాపేట సెప్టెంబర్ 23:

సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు మరింత మెరుగైన వసతులు కల్పించేందుకు రూ.7 కోట్లతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ తో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది.

విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక, సౌకర్యవంతమైన పాఠశాల వాతావరణం అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.ఈ అదనపు తరగతి గదుల నిర్మాణంతో తాటిపాముల గ్రామంలోని విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు అందుబాటులోకి రానున్నాయి.ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు అనేక కీలక సంస్కరణలను చేపడుతోంది. స్కిల్ యూనివర్సిటీ ద్వారా యువతకు పరిశ్రమలకు అనుగుణమైన నైపుణ్య శిక్షణ, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ద్వారా విద్యార్థులకు ఆధునిక మౌలిక వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది.శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి ఎంపీ,టీపీసీసీ మీడియా అండ్ పబ్లిసిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ అన్నారు.

హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో మట్టి గణేషన్ కి విశేష పూజలు

అన్వేషనేత్రం,హైదరాబాద్, సెప్టెంబర్ 23 :

సోమాజిగూడ లోని ప్రెస్ క్లబ్లో ఎకో ఫ్రెండ్లీ మట్టి గణనాథునికి పూజలు నిర్వహించారు. ఇదే సందర్భంగా అన్న ప్రసాదలను అధ్యక్షులు ఎస్ విజయ్ కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఏ .రాజేష్, జాయింట్ సెక్రటరీలు చిలుకూరి హరిప్రసాద్, వర్ధిల్లి బాపూరావు, కోశాధికారి రమేష్ వైట్ల, ప్రెస్ క్లబ్ ఈసీ మెంబర్స్ ముత్యాల సత్తిబాబు , వనం నాగరాజు, అశోక్ దయ్యాల, అమిత్ బట్టు, ఎన్. శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 600 మందికి పైగా అన్న ప్రసాదం స్వీకరించారు. మాజీ మంత్రి దానం నాగేందర్ ,బిజెపి నాయకులు చింతల రామచంద్ర రెడ్డి, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, ఆర్టీఏ జాయింట్ కమిషనర్ వెంకటరమణ ఆర్టీవో కృష్ణయ్య ఖైరతాబాద్ పోలీస్ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి సహా పలువురు సీనియర్ జర్నలిస్టులు ప్రెస్ క్లబ్ లోని గణేష్ విగ్రహానికి ప్రత్యేకంగా పూజలు చేశారు. గణేష్ లడ్డూ వేలం పాట అనంతరం మట్టి వినాయకు కుడిని వినాయక సాగర్ లో నిమజ్జనం చేశారు.

తాటిపాముల అభివృద్ధికి రూ.7 కోట్లతో పనులు

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

తిరుమలగిరి, సెప్టెంబర్ 23 (అన్వేషనేత్రం): తాటిపాముల గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణానికి సుమారు రూ.7 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు రాష్ట్ర నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్‌తో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు.

పాఠశాల ప్రాంగణంలో జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ తాటిపాముల తనకు కన్నతల్లిలాంటిదని అన్నారు. రాజకీయాలకు అతీతంగా తాను పుట్టిన గడ్డ అభివృద్ధికి జీవితాంతం తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో లభించే స్థాయి విద్యా ప్రమాణాలు గ్రామీణ విద్యార్థులకు కూడా అందించాలన్న లక్ష్యంతో పాఠశాలలను ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి తరగతి గదుల నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

తాటిపాములలోని నాలుగు అంగన్వాడీ కేంద్రాలకు ఒక్కోదానికి రూ.20 లక్షల చొప్పున మొత్తం రూ.80 లక్షలతో ఆధునిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను మంత్రి ఆదేశించారు. మహిళా సమాఖ్య సభ్యుల కోసం శ్రీశక్తి భవన నిర్మాణానికి రూ.20 లక్షలు, చెక్‌డ్యాం, వంతెన నిర్మాణానికి రూ.25 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. జానకిపురం--తాటిపాముల గ్రామాల మధ్య వంతెన నిర్మాణానికి భవిష్యత్తులో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యా సదుపాయాల మెరుగుదలతో పాటు సాగునీటి వనరులు, మౌలిక వసతుల అభివృద్ధికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. దేవాదుల పథకం 36వ దశ కాలువ నిర్మాణానికి భూసేకరణ ప్రక్రియ పూర్తిచేసి రైతులకు నష్టపరిహారం అందించినట్లు తెలిపారు. త్వరలో కాలువ నిర్మాణ పనులను వేగవంతం చేసి తిరుమలగిరి ప్రాంతానికి దేవాదుల జలాలను అందించడమే లక్ష్యమన్నారు. బునాదిగాని, ఆసిఫ్‌నగర్ కాలువల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసి అడ్డగూడూరు, శాలిగౌరారం, మోత్కూరు మండలాలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు విద్య పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందించాలన్న లక్ష్యంతో తాటిపాములలో పాఠశాలల అభివృద్ధికి చర్యలు చేపట్టడం శుభపరిణామమన్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో సామాజిక బాధ్యత నిధులను సమీకరించి అదనపు తరగతి గదుల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ఎంపీ నిధుల నుంచి రూ.6 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. అనంతరం వాస్తాకొండూరు--తాటిపాముల గ్రామాల మధ్య నిర్మిస్తున్న వంతెన పనులను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్ పరిశీలించారు. తుంగతుర్తి--తిరుమలగిరి ప్రాంతాలకు దేవాదుల పథకం రెండో దశ, 36వ దశ ద్వారా సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో రైతు కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, అదనపు కలెక్టర్ హరి సింగ్, జిల్లా ఎస్పీ నరసింహ, ఆర్డీఓ వేణు మాధవరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, ఏఐసీసీ నాయకులు సర్వోత్తమ్‌రెడ్డి, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణారెడ్డి, తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వై.చామంతి నరేష్, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, సర్పంచ్ బోయపల్లి కిషన్, ఉపసర్పంచ్ బోనాసి ఎల్లమ్మ, గ్రామ పెద్ద నలమాద సుదర్శన్‌రెడ్డి, వార్డు సభ్యులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామస్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

వినాయక ఊరేగింపులో దళిత యువకుడిపై దాడి

కత్తితో పొడిచి, గొంతు కోసిన ఘటనపై నిందితులను వెంటనే అరెస్టు చేయాలి బాధితుడికి మెరుగైన వైద్యం, కుటుంబానికి రక్షణ కల్పించాలి

నాగార్జున, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి

మిర్యాలగూడ,అన్వేషనేత్రం సెప్టెంబర్ 23:

నల్లగొండ జిల్లా మాడుగులపల్లి మండలం కుక్కడం గ్రామంలో తేదీ మంగళవారం రాత్రి వినాయక నిమజ్జన/ఊరేగింపు సందర్భంగా దళిత యువకుడు పోతేపాక సాయి కుమార్‌పై దాడి జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన వారిని వెంటనే అరెస్టు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున జిల్లా ఎస్పీని డిమాండ్ చేశారు.

బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పోతేపాక సాయి కుమార్‌ను పాలడుగు నాగార్జున, గాదె నరసింహలు పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, బాధితుడి వాంగ్మూలం ప్రకారం తండు వరుణ్, పందు వేణు, తండు వెంకన్న, తండు లింగయ్యతో పాటు మరికొందరు వ్యక్తులు దాడి చేసి కులం పేరుతో దూషిస్తూ కత్తితో ఎడమ పక్క భాగంలో పొడిచి, గొంతు కోసినట్లు తెలిపారు. ఘటనపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించి, బాధ్యులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.దళితులు, గిరిజనులపై దాడులు, కులం పేరుతో దూషణలు, బెదిరింపులు చోటుచేసుకోకుండా పోలీసులు కఠిన చర్యలు చేపట్టాలని నాగార్జున అన్నారు. కులవివక్ష, దాడులకు పాల్పడే వ్యక్తులను చట్టపరంగా కట్టడి చేయాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని పేర్కొన్నారు.

జిల్లా ఎస్పీ తక్షణమే జోక్యం చేసుకోవాలి

ఈ ఘటనపై జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా దృష్టి సారించి సమగ్ర విచారణకు ఆదేశించాలని, నేరం చేసినట్లు దర్యాప్తులో తేలిన వారిని వారు ఎంతటి వారైనా చట్ట ప్రకారం వెంటనే అరెస్టు చేయాలని పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు.ఘటనకు సంబంధించిన పరిస్థితులు, బాధితుడి వాంగ్మూలం, సాక్ష్యాలు, అందుబాటులో ఉన్న ఆధారాలను పూర్తిగా పరిశీలించి కేసు దర్యాప్తు పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. నేరం నిర్ధారణకు అనుగుణంగా హత్యాయత్నం, ఎస్సీ/ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టంలోని వర్తించే నిబంధనలతో పాటు ఇతర వర్తించే చట్టాల కింద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బాధితుడి కుటుంబానికి రక్షణ కల్పించాలి

దాడి నేపథ్యంలో బాధితుడు సాయి కుమార్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులకు ఎలాంటి బెదిరింపులు లేదా ఒత్తిళ్లు లేకుండా తక్షణ పోలీసు రక్షణ కల్పించాలని కోరారు. బాధితుడికి మెరుగైన వైద్యం అందించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం/సహాయం అందించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే కుక్కడం గ్రామంలో పరిస్థితులు ఉద్రిక్తంగా మారకుండా పోలీస్ పికెట్ ఏర్పాటు చేసి, శాంతిభద్రతలను పరిరక్షించాలని కోరారు.ఈ ఘటనపై జిల్లా ఎస్పీ తక్షణమే జోక్యం చేసుకుని బాధితుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, నిందితులపై చట్టపరమైన చర్యలు వేగవంతం చేయాలని కెవిపిఎస్ తరఫున పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గాదె నరసింహ, రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దళితుల పక్షాన విస్తృతస్థాయి సమావేశం

హైద్రాబాద్, అన్వేషనేత్రం:

మా దళితుల పక్షాన విస్తృతస్థాయి అవకాశాలు ఎన్ని ఉన్నాయో అన్నింటిని దళితులు అనుభవించాలని అధికారులను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్న రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కి హృదయ పూర్వక ధన్యవాదాలు.చిలువేరు శ్రీనివాస్
చైర్మన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ వరంగల్ తెలంగాణ.

గణనాథుడికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రత్యేక పూజలు

ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను ఘనంగా సన్మానించిన ప్రజలు

అన్వేషనేత్రం, హైదరాబాద్:

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు రాజశేఖర్ నగర్‌లో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుడికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి ప్రజల సంక్షేమం కోసం ప్రార్థించారు.ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు పీసీసీ ప్రధాన కార్యదర్శి పట్ల రంగారావు, రాంపూడి రోశయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, చెరుకూరి కిరణ్, కౌన్సిలర్ మేర్ శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు వీరంశెట్టి సీతారాములు, అశోక్, రాజశేఖర్ నగర్ ప్రజలు, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ వినాయక నవరాత్రులను ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని అన్నారు. తొమ్మిది రోజుల పాటు గణనాథుడిని భక్తితో పూజించి, తమ కోరికలు నెరవేరాలని కోరుకుంటారని తెలిపారు. విఘ్నాలను తొలగించే గణనాథుడు ప్రజలందరినీ చల్లగా చూడాలని, ప్రతి ఒక్కరికీ మంచి ఆరోగ్యం, సుఖసంతోషాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పైడిపల్లి శ్రీను సూర్యదేవర శ్రీధర్, విలాసాగరం నరేష్, హరి శ్రీనివాసరావు, చెరుకూరి వెంకటేశ్వరరావు, బొల్లెపల్లి శ్రీనివాసరావు, చెరుకూరి కిరణ్, పువ్వాళ్ల రాజా, అమర్, నేనికృష్ణ, వీరపనేని చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించండి ప్రకృతిని కాపాడండి

సూర్యాపేట లయన్స్ క్లబ్ ఐ హాస్పిటల్ లో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

సూర్యాపేట జిల్లా ప్రతి సెప్టెంబర్: 23 (అన్వేషనేత్రం):

ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణలో మొక్కలను సంరక్షించండి పకృతిని కాపాడాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో బుధవారం జమ్మిగడ్డ లయన్స్ క్లబ్ ఐ హాస్పిటల్ లో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షణ కాపాడాలని వారు సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈరోజు నాటిన మొక్కలే రేపటి భవిష్యత్ తరానికి జీవనాధారాన్ని అందిస్తాయని వారు అన్నారు. మరియు పర్యావరణ పరిరక్షణలో లైన్స్ క్లబ్ ఐ హాస్పిటల్ చేతులు కలుపుతూ మార్పుకు మనమే నాంది పలుకుదామని రేపటినుండి వివిధ హోటల్స్ లో ప్లాస్టిక్ వస్తువులు వాడకాలను నిర్మూలించాలని అదేవిధంగా కూరగాయల మార్కెట్లో ప్లాస్టిక్ వస్తువులను వాడకం తగ్గించేందుకు వినియోగదారులకు చేతి సంచులు అందజేస్తామని క్లబ్ సభ్యులు తెలియజేయడం అభినందనీయం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఐ హాస్పిటల్ చైర్మన్ మీలా మహదేవ్, గవర్నర్ గుడిపూడి వెంకటేశ్వరరావు, సెక్రటరీ పెండం చంద్రశేఖర్, జాయింట్ సెక్రెటరీ మిరియాల సుధాకర్, మిరియాల వెంకటేశ్వర్లు, సుధా బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణు,మొరిశెట్టి లక్ష్మాది, కొండపల్లి దిలీప్ రెడ్డి, అబ్దుల్ రహీం,ఎలిమినేటి అభినయ్, పంతంగి దశరథ, తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల మన్ననలు పొందాలి

ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్: 23 (అన్వేషనేత్రం):

వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించి వారి మన్ననలను పొందాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలో నూతనంగా ఏర్పాటు చేసిన జిలానీ చికెన్ సెంటర్ అండ్ వాటర్ ప్లాంట్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మొరిశెట్టి లక్షాది, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారుల మన్ననలు పొందినప్పుడే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని అన్నారు.నాణ్యమైన,నమ్మకమైన సేవలను అందిస్తూ వ్యాపారంలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, కాంగ్రెస్ నాయకులు నాగెల్లి అరుణ్

కుమార్, నాగు నాయక్, పంతంగి దశరథ, పడిదల రవి, రాంబాబు యాదవ్, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సాయి కృష్ణ, ప్రొప్రైటర్ షేక్ జిలానీ, నవీళ్ళ బాబు, శ్రీకర్ రెడ్డి, మహేష్,బండారు శేఖర్ రెడ్డి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేటలో అత్యధికంగా రూ.3 లక్షల 21 వేలు ధర పలికిన వినాయకుడి లడ్డు

వేదాంత భోజనం మందిరం గణేష్ లడ్డూను కైవసం చేసుకున్న సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షులు బెలిదే శ్రీనివాస్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ :23 (అన్వేషనేత్రం):

గత 75 సంవత్సరాలుగా పూజలు అందుకుంటున్న శ్రీ వేదాంత భజన మందిరం వారు ఏర్పాటు చేసిన లడ్డు వేలంపాటలో సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెలిదే శ్రీనివాస్ లు అత్యధికంగా మూడు లక్షల ఇరవై ఒక్క వెయ్యి రూపాయలకు వేలం పాటలో దక్కించుకున్నారు. గత ఏడాది రెండు లక్షల ఇరవై ఒక్క వెయ్యి లడ్డు వేలం కాగా ఈ సంవత్సరం లక్ష రూపాయలు అదనంగా వేలంపాట ద్వారా ఆలయానికి ఆదాయం చేకూర్చింది. శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూల సెంటర్లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ నివేదిత లక్షాది, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి , మాజి రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మాజి మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి స్వయంగా ట్రాక్టర్ నడిపి భక్తులను విశేషంగా ఆకర్షించుకున్నారు. ఈ కార్యక్రమంలోవార్డు కౌన్సిలర్ గందూరి రమేష్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు అనంతల కృపాకర్ , రంగరాజు రుక్మారావు, చల్లా లక్ష్మీకాంత్, బొమ్మిడి లక్ష్మీనారాయణ, బోనగిరి కృష్ణ విశాల, బెలిదే ఆకాష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టా కిషోర్ , జీడి బిక్షము, బైరు వెంకన్న, భజన మందిరం అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు కార్యదర్శి నకరికంటి రాజశేఖర్ అర్చకులు ధరూర్ సింగరాచార్యులు, రాఘవాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తయితే నల్లగొండకు శాశ్వత ప్రయోజనం.. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ, సెప్టెంబర్ 23 (అన్వేషనేత్రం):

ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య ఇంజనీర్ల భవన్‌లో నిర్వహించిన ఎల్‌నినో ప్రభావం -- సాగునీటి రంగం, వ్యవసాయం కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రముఖ ఇంజనీర్ గుర్రం కోటిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గుర్రం కోటిరెడ్డి స్మారక పురస్కార గ్రహీతలను సత్కరించి అవార్డులను అందజేశారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడుతున్న నేపథ్యంలో కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఇంజనీర్లు తమ విలువైన సూచనలు, సలహాలను ప్రభుత్వానికి అందించాలని మంత్రి కోరారు. ఇంజనీర్ల సేవలు లేకుండా దేశ అభివృద్ధి సాధ్యం కాదని, ముఖ్యంగా వ్యవసాయ రంగం అభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తయితే నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది అని మంత్రి తెలిపారు. సొరంగం పూర్తయితే గురుత్వాకర్షణ ఆధారంగా రెండు పంటలకు సాగునీరు అందించే అవకాశం ఉంటుందని చెప్పారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తికావడం తన జన్మను సార్థకం చేస్తుందని అన్నారు. రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తెలిపారు. రహదారులు, భవనాల శాఖతో పాటు పంచాయతీరాజ్ శాఖ ద్వారా తొలి దశలో రూ.20 వేల కోట్లతో పనితీరు ఆధారిత వార్షిక చెల్లింపు విధానంలో రహదారుల నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామానికి తారు రహదారులు, గ్రామం నుంచి మండల కేంద్రానికి, మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేలా సింగిల్ లేన్ రహదారులను డబుల్, నాలుగు వరుసల రహదారులుగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు.

విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

వినాయక మండపాల్లో ఎమ్మెల్యే బాలు నాయక్ పూజలు..

11వ వార్డులో చిన్ననాటి జ్ఞాపకాలు నెమరువేసుకున్న ఎమ్మెల్యే

నల్లగొండ/దేవరకొండ 23 (అన్వేషనేత్రం)సెప్టెంబర్ 23: వినాయక నిమజ్జన వేడుకల సందర్భంగా దేవరకొండ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణనాథులను ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవరకొండ పట్టణంలోని డిండి రోడ్డు సాయిబాబా దేవాలయం, శివాలయం, 11వ వార్డు, కన్యకా పరమేశ్వరి ఆలయంతో పాటు కొండమల్లేపల్లి, తిరుమలనగర్ ప్రాంతాల్లోని వినాయక మండపాలను సందర్శించారు. నిమజ్జనానికి సిద్ధమైన గణనాథులకు పూజలు చేసి నియోజకవర్గ ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని ప్రార్థించారు.

చిన్ననాటి జ్ఞాపకాలు

11వ వార్డులో వినాయకుడిని దర్శించుకున్న సందర్భంగా బాలు నాయక్ తన చిన్ననాటి జ్ఞాపకాలను కమిటీ సభ్యులతో పంచుకున్నారు. చిన్నతనంలో ఇదే ప్రాంతంలో వినాయక చవితి సందర్భంగా గణపతిని ఏర్పాటు చేసుకునేవారమని, అప్పటి మిత్రులు, ఉత్సవాల జ్ఞాపకాలు ఇప్పటికీ గుర్తున్నాయని తెలిపారు. దీంతో అక్కడి వాతావరణం ఆత్మీయంగా మారింది.

ప్రశాంతంగా నిమజ్జనం నిర్వహించాలి

విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని బాలు నాయక్ ఆకాంక్షించారు. వినాయక నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని భక్తులకు సూచించారు. నవరాత్రుల సందర్భంగా పూజలు అందుకున్న గణపయ్య లడ్డూను వేలంలో దక్కించుకున్న భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం అభినందనీయం

అడిషనల్ ఎస్పీ రమేష్, ఆర్డీవో అశోక్‌రెడ్డి

నల్లగొండ,సెప్టెంబర్ 23 (అన్వేషనేత్రం):గణేష్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా భక్తుల కోసం ఏఎస్ వెజిటేబుల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానం అభినందనీయమని అడిషనల్ ఎస్పీ రమేష్, ఆర్డీవో అశోక్‌రెడ్డి అన్నారు. ప్రకాశం బజార్ కూరగాయల మార్కెట్‌లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఏటా సొంత ఖర్చులతో నిస్వార్థంగా అన్నదానం నిర్వహిస్తున్న ఆలంపల్లి సుధాకర్ సేవా స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. గణేష్ నిమజ్జనానికి తరలివచ్చే భక్తులకు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సుమారు వెయ్యి మంది భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం ఏటా అన్నదానం నిర్వహిస్తున్న ఆలంపల్లి సుధాకర్, ఆలంపల్లి చంద్రశేఖర్‌లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కూరగాయల మార్కెట్ అధ్యక్షుడు సోమయ్య, సింగం ప్రవీణ్‌కుమార్, రాజశేఖర్, రాజు, కళ్యాణ్‌తో పాటు పలువురు వ్యాపారులు పాల్గొన్నారు.

న్యాయవాదులకు రూ.25 లక్షల ప్రయోజనం ఇవ్వాలి

జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.10 వేల ఉపకార వేతనం

నల్లగొండలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ధర్నా

నల్లగొండ, సెప్టెంబర్ 22 (అన్వేషనేత్రం ప్రతినిధి): న్యాయవాదుల మరణం, పదవీ విరమణ సందర్భంగా రూ.25 లక్షల ప్రయోజనం కల్పించాలని, జూనియర్ న్యాయవాదులకు కనీసం ఐదేళ్లపాటు నెలకు రూ.10 వేల ఉపకార వేతనం అందించాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి అనంతుల శంకరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం నల్లగొండ కోర్టు ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ న్యాయవాదుల సంక్షేమం కోసం రాష్ట్రంలోని అన్ని కోర్టు సముదాయాల ఎదుట ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జాతీయ మండలి సూచనల మేరకు ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఆగస్టు 15, 16 తేదీల్లో కేరళలోని ఎర్నాకుళంలో జరిగిన జాతీయ మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు రాష్ట్రవ్యాప్త ఆందోళన చేపట్టినట్లు వివరించారు. కేంద్ర న్యాయవాదుల సంక్షేమ నిధి చట్టం-2001ను సవరించి న్యాయవాది మరణం లేదా పదవీ విరమణ సమయంలో రూ.25 లక్షలు అందించాలని కోరారు. న్యాయవాదులకు వైద్య సహాయంగా రూ.5 లక్షలు మంజూరు చేయాలని, జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.10 వేల ఉపకార వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు ఏ. సతీష్‌కుమార్, కార్యదర్శి బి. అశోక్‌కుమార్, సీనియర్ న్యాయవాదులు జి. వెంకటేశ్వర్లు, పి. శ్రీనివాస్‌రెడ్డితో పాటు ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ నాయకులు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

విగ్నేశ్వరునికి వినతి పత్రం అందజేసిన.. ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్

అన్వేషనేత్రం,నల్లగొండ సెప్టెంబర్ 23 :

నల్గొండ జిల్లా ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఏర్పడి మూడు సంవత్సరాలు కావస్తున్నా గ్రూప్ వన్ గ్రూప్ టూ గ్రూప్ త్రీ ఉద్యోగ నోటిఫికేషన్ వెయ్యకపోవడం చాలా బాధాకరం ఎంతోమంది బహుజన ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రవర్ణ పేద విద్యార్థి బిడ్డలు ఉద్యమ ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డది రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో సందర్భంలో లక్ష ఉద్యోగాలు ఇస్తా అని హామీ ఇవ్వడం జరిగింది కావున విగ్నేశ్వరుడు పేద విద్యార్థుల పక్షాన ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్ జారీ చేయాలని వినాయకునికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బండారు శంకర్ సెంట్రల్ కమిటీ మెంబర్ కొండేటి నరేష్ కుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు కాసర్ల లింగస్వామి మబ్బు శివ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా లింగారి చంద్రశేఖర

గజ్వేల్,అన్వేషనేత్రం సెప్టెంబర్ 23:

ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపన్న, రాష్ట్ర అధ్యక్షులు కేదాసి మోహన్ ఆదేశాల మేరకు గజ్వేల్ నియోజకవర్గం జగదేవపూర్ మండల్ అధ్యక్షులుగా లింగారి చంద్రశేఖర ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది .ఆయనకు ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు దేవులపల్లి రాజేందర్ నియామక పత్రం అందజేశారు రాజేందర్ మాట్లాడుతూ. జగదేవపూర్ మండల్ గ్రామ కమిటీల నిర్మాణం చేసి ఎమ్మార్పీఎస్ బలోపేతం చేయాలని ఆకాంక్షించారు ఎమ్మార్పీఎస్ బలోపేతం చేయుటకై గజ్వేల్ నియోజకవర్గం మండలాల కమిటీలు నిర్మాణం చేస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు జిల్లా రాష్ట్ర కార్యదర్శి గడ్డం వెంకటేష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమిగారి రాజేందర్ జిల్లా కార్యదర్శి లింగాల నర్సింలు లింగారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యాదగిరిగుట్టలోని ఎమ్మెల్యే కార్యాలయ గణనాథుడి నిమజ్జనం

అన్వేషనేత్రం,యాదగిరిగుట్ట :

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కార్యాలయంలో తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న గణనాథుడి నిమజ్జనం వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముందుగా బీర్ల అయిలయ్య అనిత గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి,భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం బీర్ల నిలయం నుంచి వైకుంఠ ద్వారం వరకు గణనాథుడిని ఊరేగింపుగా తీసుకెళ్లారు.భక్తులు, నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేస్తూ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం సైదాపూర్ చెరువుకు చేరుకుని గణనాథుడిని భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు.

కేవలం ప్రజల గొంతు మాత్రమే

ప్రజల పక్షాన ప్రశ్న - అధికార, ప్రతిపక్ష కొట్లాటలలో ప్రజలు ఎటువైపు?

హైదరాబాద్,అన్వేషనేత్రం:

రాష్ట్ర రాజకీయం ఒక వింత మలుపులో ఉంది. అసెంబ్లీ లోపల మైకులు బద్దలవుతున్నాయి.ఎమ్మెల్యేలు వీధి రౌడీల్లా ప్రవర్తిస్తున్నారు. గౌరవప్రదమైన సభలుగా చెప్పుకునే చట్టసభలు నేడు కౌరవసభలుగా మారుతున్నాయి.టీవీ చర్చల్లో చర్చ లేదు కానీ బూతులు తూటాల్లా పేలుతున్నాయి. సోషల్ మీడియాలో ఒక పార్టీ ఐటీ సెల్ మరో పార్టీపై దాడి చేస్తోంది. కానీ ఈ శబ్దాల మధ్య అసలైన ప్రశ్న ఎవరూ వినడం లేదు – ప్రజలు ఏమనుకుంటున్నారు?

బయటకు వచ్చి ప్రజల్లోకి వెళ్తే వినిపించే మాటలు వేరు

పొలం గట్టున నిలబడ్డ రైతు అడుగుతున్నాడు – "రైతు భరోసా అకౌంట్ లో పడిందని చెబుతున్నారు, కానీ నా పొలంలో కలుపు తీసే కూలీ రోజుకు రూ.500 అయింది. విత్తనం, ఎరువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి". దీనికి ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుంది?

పరీక్షా కేంద్రం బయట నిలబడ్డ నిరుద్యోగ యువకుడు అడుగుతున్నాడు – "గ్రూప్–1, గ్రూప్–2, గ్రూప్–3, గ్రూప్–4 నోటిఫికేషన్లు వచ్చాయి, సంతోషమే. కానీ గతంలో జరిగిన పేపర్ లీకులపై విచారణ ఏమైంది? దోషులను శిక్షించారా? మళ్లీ ఇలాంటివి జరగవని గ్యారెంటీ ఏమిటి?" వంటింట్లో ఆలోచిస్తున్న తల్లి అడుగుతోంది – "మహాలక్ష్మి పథకం కింద రూ.500 కే గ్యాస్ సిలిండర్ అన్నారు. అర్జీ ఇచ్చి నెలలు అయింది, ఇంతవరకు ఆ పథకం మా ఇంటి గడప ఎందుకు తొక్కలేదు."? అభాగ్యులైన వృద్ధులు వితంతువుల, వికలాంగులు అడుగుతున్నారు. "నిత్యవసర ధరలు ఆకాశానంటుతున్నాయి. మందుల ధరలు రెట్టింపు అయినాయి. తమకు చేయూతనందించే పెన్షన్లు ఎందుకు పెంచడం లేదు? దళితులు, నిరుపేదలు అడుగుతున్నారు." ఒకప్పుడు భూమి కోసం పోరాటాలు చేశాము.నేడు మాకు ఉన్న కొద్దిపాటి భూమికి రికార్డుల కోసం పోరాటాలు చేయాలా?ఈ ప్రశ్నలకు అటు అధికార పక్షం దగ్గర సూటైన సమాధానం లేదు, ఇటు ప్రతిపక్షం దగ్గర స్పష్టమైన పరిష్కారం లేదు. ఉన్నదల్లా పరస్పర విమర్శలే.

ప్రజా పాలన అంటే ఏమిటి?

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా లక్ష ఫైళ్లు క్లియర్ చేశామని, 455 టన్నుల చెత్త తొలగించామని ప్రకటించారు. పరిపాలనా పరంగా ఇది మంచి ప్రారంభమే.కానీ మనం గుర్తుపెట్టుకోవాలి – ప్రజా పాలన అంటే ఫైళ్లు క్లియర్ చేయడం కాదు, ప్రజల జీవితాలు క్లియర్ చేయడం. ఒక ఫైలు క్లియర్ అయితే ఒక అధికారి సంతకం పడుతుంది. ఒక రైతు జీవితం క్లియర్ అయితే ఒక కుటుంబం నిలబడుతుంది.ప్రభుత్వం రెండో దానిపై దృష్టి పెట్టినప్పుడే అది నిజమైన ప్రజా పాలన అవుతుంది.

ప్రతిపక్షం పాత్ర ఏమిటి?

ప్రతిపక్షం అంటే కేవలం ప్రభుత్వాన్ని పడగొట్టాలని చూడటం కాదు. ప్రజల గొంతును అసెంబ్లీలో గట్టిగా వినిపించడం. గత పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ స్ నేడు "మేము ఉంటే అన్నీ చేసేవాళ్లం" అంటోంది. కానీ ప్రజలు అడుగుతున్న ప్రశ్న – మీరు అధికారంలో ఉన్నప్పుడు ఈ సమస్యలు లేవా? అప్పుడు కూడా రైతు ఆత్మహత్యలు జరగలేదా? అప్పుడు కూడా నిరుద్యోగం లేదా? అప్పుడు ఏమి చేశారు. నాడు పట్టించుకోని వారు ఇప్పుడు ప్రజలపై ప్రేమతో కాదు, వచ్చే ఎన్నికల్లో అధికారం కోసమే మాట్లాడుతున్నట్లు కనిపిస్తోంది.

ప్రజల పక్షాన మా డిమాండ్లు

అధికార, ప్రతిపక్షాలకు మేము పెట్టే షరతు ఒక్కటే – మీ కొట్లాట మాకు వద్దు, మీ మేనిఫెస్టోల వాగ్దానాలు వద్దు, మీ ప్రెస్ మీట్ హడావుడి వద్దు. మాకు కావాల్సింది ఇది: ఉద్యోగాలపై శ్వేతపత్రం: రాష్ట్రంలో ఎన్ని ప్రభుత్వ పోస్టులు ఖాళీగా ఉన్నాయి? ఎన్ని నింపారు? ఎన్నింటికి పరీక్షలు జరిగాయి? ప్రతి నెలా ప్రజల ముందు లెక్క చెప్పండి.

సంక్షేమ పథకాల్లో పారదర్శకత: ప్రజా పాలన పేరుతో గ్రామ సభల్లో లక్షలాది అర్జీలు తీసుకున్నారు. కానీ అందులో 70 శాతం మందికి ఇప్పటికీ పథకం అందలేదనే వాస్తవాన్ని ప్రభుత్వం అంగీకరించాలి. రాజ్యాంగ సూత్రాలకు అనుగుణంగా పరిపాలన అందిస్తూ సమ్మిళిత అభివృద్ధిని సాధించాలి. అనేక ఏళ్లుగా సామాజికంగా సాంస్కృతికంగా ఆర్థికంగా రాజకీయంగా విద్యాపరంగా వెనుకబడిన దళిత బహుజన వర్గాలకు రాజ్యాంగ ఫలాలను పారదర్శకంగా అమలు చేయాలి. దళిత పేద రైతులకు చెందిన కొద్దిపాటి భూములకు కాగితాలు, రికార్డు లు,పట్టాదారు పాసు పుస్తకాలు మంజూరు చేసి ప్రభుత్వ పథకాలు అందించాలి.

సమతుల్య అభివృద్ధి:

హైదరాబాద్ లో రోడ్లు, పార్కులు, ఈకో పార్కులు అవసరమే. కానీ ఆదిలాబాద్ లోని కోయ గూడేలు, గిరిజన తండాలకు సరైన తాగునీరు, రోడ్డు, వైద్యం అందుతున్నాయా? రైతుకు సమయానికి ఎరువులు కావాలి, పిల్లలకు నాణ్యమైన విద్య కావాలి, యువతకు ఉద్యోగాలు కావాలి, ఆసుపత్రిలో మెరుగైన వైద్యం కావాలి. వీటిపై చర్చ పెట్టండి. వీటిపై కొట్లాడండి. అప్పుడు ప్రజలు మీ వెంట నిలబడతారు.లేకపోతే మీరు అసెంబ్లీలో కొట్లాడుకుంటూనే ఉంటారు, ప్రజలు మాత్రం మీ ఇద్దరినీ చూసి నవ్వుకుంటూ తమ బతుకు తాము బతుకుతూనే ఉంటారు. సరియైన సమయంలో నిశ్శబ్ద విప్లవంతో బుద్ధి చెప్తారు.

ఎమ్మెల్యే పర్యటన ను విజయవంతం చేయాలి

అన్వేషనేత్రం,హైద్రాబాద్ :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పర్యటన వివరాలు

గురువారం ఉదయం 10:35 నిమిషాలకు గుండాల ఎంపిడిఓ కార్యాలయం ఎదుట మహిళ రైతు ఉత్పత్తుల సంఘాన్ని ప్రారంభిస్తారు.ఉదయం 11:34 నిమిషాలకు గుండాల మండలం పాచిల్ల గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తారు.మధ్యాహ్నం 12:33 నిమిషాలకు గుండాల మండల కేంద్రంలోని హైమావతి ఫంక్షన్ హాల్ లో నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తారు.మధ్యాహ్నం 1:44 నిమిషాలకు హైమావతి ఫంక్షన్ హాల్లో గుండాల మహిళా సంఘాలకు ఎనిమిది కోట్ల రూపాయల రుణాల చెక్కులను పంపిణీ చేయనున్నారు..తదుపరి వివరాలు పర్యటన అనంతరం. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే పర్యటన ను విజయవంతం చేద్దాం.

పాత బస్తీ లో గణేష్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు

నల్లగొండ,అన్వేషనేత్రం:

నల్గొండ పాత బస్తీ 1వ నంబర్ గణేష్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు గుమ్మల మోహన్ రెడ్డి, బుర్రి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ జుకూరి రమేష్ మాజీ జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య ,జిల్లా ఆర్టిఏ మెంబర్ కూసుకుంట్ల రాజురెడ్డి ,ఆత్మ చైర్మన్ గోలి జగల్ రెడ్డి,సర్పంచులు పోషమల్ల సురేష్,గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచులు దేప నరేందర్, రమణ రెడ్డి,పలువురు కాంగ్రెస్ కార్పొరేటర్ లు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీకి జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ :ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి

అన్వేషనేత్రం,మెదక్ సెప్టెంబర్ 23:

మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఐపీఎస్ పుట్టినరోజు సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో శాలువా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ యస్సి సేల్ రాష్ట్ర కార్యదర్శి మాసనగారి నాగరాజు వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

గణనాధుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

ఏకే ఫౌండేషన్ చైర్మన్ అనిల్ కుమార్ యాదవ్

నాగార్జునసాగర్,అన్వేషనేత్రం :

ఆంజనేయతండ నవయుగ యూత్ ఆహ్వానమేరకు గణనాదుడిని దర్శించుకొన్న ఏకే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్. నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం ఆంజనేయతండ నవయుగ యూత్ ఆహ్వానమేరకు గణనాదుడిని దర్శించుకొన్న ఏకే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్...ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆ గణనాధుడి ఆశీస్సులతోటి ఆంజనేయతండ ప్రజలందరూ పాడి పంటల వృద్ధి తో సుభిక్షంగా ఉండాలని అభిలాషించారు.వారి తో పాటు నవయుగ యూత్ కమిటీ సభ్యులు, మాజీ ఎంపిటిసి రాతాల బాలాజీ నాయక్,రాతాల కృష్ణ,సబావత్,నాగరాజు, బొడ్డుపల్లి దుర్గా చారి,శ్యామ్,ముకమల్ల కోటి,ఉమేష్ యాదవ్,శంకర్, రావుల రాము యాదవ్, మోకారాల అనిల్ గ్రామ మహిళ సోదరులు మరియు గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ సన్నాహక సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క

హైద్రాబాద్, అన్వేషనేత్రం:

రాష్ట్ర సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్–2026 సన్నాహక సమావేశం జరిగింది.ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తదితరులు హాజరయ్యారు. 2026 డిసెంబర్ 7 నుంచి 9 వరకు నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్–2026 ఏర్పాట్లపై డిప్యూటీ సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు.తెలంగాణను ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా తీర్చిదిద్దే లక్ష్యంతో సదస్సును ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని, దేశీయ, అంతర్జాతీయ రోడ్‌షోల ద్వారా భారీగా పెట్టుబడులను ఆకర్షించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు.

2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంలో ఈ గ్లోబల్ సమ్మిట్ కీలక మైలురాయిగా నిలవాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ఏర్పాట్లను వార్‌రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

ఆట

భారత్ పసిడి బోణీ

ఆసియా క్రీడల్లో భారత్ తొలి స్వర్ణం సాధించింది. మహిళల క్రికెట్‌లో భారత జట్టు పసిడి పతకాన్ని సొంతం చేసుకుంది. మంగళవారం జరిగిన ఫైనల్లో టీమిండియా 147 పరుగుల భారీ తేడాతో శ్రీలంకను చిత్తు చేసి బంగారు పతకాన్ని దక్కించుకుంది. ఆసియా క్రీడల్లో భారత మహిళా క్రికెట్ టీమ్‌కు ఇది రెండో పసిడి పతకం కావడం విశేషం. 2022లో కూడా భారత్ క్రికెట్‌లో స్వర్ణం సాధించిన సంగతి తెలిసిందే. ఇక శ్రీలంకతో జరిగిన ఫైనల్లో హర్మన్‌సేన ఆల్‌రౌండ్‌షోతో అదరగొట్టింది. ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 216 పరుగులు చేసింది. మరిన్ని కనుగొనండి వార్తల సబ్‌స్క్రిప్షన్ బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ ఇ-పేపర్ యాక్సెస్ ూశ్రీంశీ =ఖుం - జూరాల నుంచి సాగునీటి విడుదల ూంజవతీఅంవఎవత్ తర్వాత లక్షఛేదనకు దిగిన శ్రీలంక 15.4 ఓవర్లలో 69 పరుగులకే కుప్పకూలింది. భారత బౌలర్లు అసాధారణ బౌలింగ్‌తో ప్రత్యర్థిని తక్కువ స్కోరుకే పరిమితం చేయడంలో సఫలమయ్యారు. ఓపెనర్‌గా దిగిన కెప్టెన్ చామరి ఆటపట్టు 5 ఫోర్లతో 29 పరుగులు చేసింది.

లంకపై భారత్ గెలుపు... స్వర్ణం మనదే

నిషిన్: ఏసియన్ గేమ్స్‌లో భారత జట్టు బంగారు పతకం గెలుచుకుంది. టి20 మహిళా విభాగంలో శ్రీలంకపై భారత జట్టు గెలిచి స్వర్ణం కైవసం చేసుకుంది. లంకపై భారత జట్టు 147 పరుగుల తేడాతో గెలిచి రికార్డు సృష్టించింది. భారత జట్టు తొలత బ్యాటింగ్ చేసి 216 పరుగులు చేసింది. అనంతరం 69 పరుగులకే ఆలౌటై ఘోర ఓటమిని చవిచూసింది. భారత బౌలర్లలో దీప్తి శర్మ మూడు వికెట్లు, షఫాలీ వర్మ, శ్రీ చరణి, శ్రేయాంక పాటిల్ తలో రెండు వికెట్లు తీసి లంక కోలుకోలేని దెబ్బతీశారు. భారత బ్యాట్స్‌మెన్లు స్మృతి మంధాన (79), షఫాలీ వర్మ(48), రిఛా ఘోష్(49) పరుగులు చేశారు. లంక రజతం సరిపెట్టుకుంది. బంగ్లాదేశ్‌పై గెలిచిన పాక్‌కు కాంస్యం దక్కింది.

రెండు పరుగులతో జపాన్ పై టీమిండియా గెలుపు

కాంటో: ఏషియన్ గేమ్స్‌లో భాగంగా టి20ల్లో జపాన్‌పై భారత జట్టు విజయం సాధించింది.

జపాన్‌పై టీమిండియా రెండు పరుగుల తేడాతో గెలిచింది. వర్షం పడడంతో ఐదు ఓవర్లకు ఆటను కుదించారు. భారత జట్టు ఐదు ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 32 పరుగులు చేసింది. జపాన్ జట్టు ఐదు ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 30 పరుగులు చేసి ఓటమిని చవిచూసింది. వాషింగ్టన్ సుందర్ రెండు ఓవర్లలో 13 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు తీశాడు. భారత బ్యాట్స్‌మెన్లలో 16 పరుగులు చేసి పర్వాలేదనిపించాడు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

సినిమా

CINEMA

ఘనంగా "పిఠాపురంలో అలా మొదలైంది" చిత్ర సక్సెస్ మీట్

డా. రాజేంద్రప్రసాద్, పృథ్వీరాజ్, కేదార్ శంకర్, మణిచందన, అన్నపూర్ణమ్మ, సన్నీ అఖిల్, విరాట్, సాయి ప్రణీత్, శ్రీలు, ప్రత్యూష, రెహానా ప్రధాన పాత్రల్లో ప్రముఖ దర్శకులు 'ప్రేయసి రావే' ఫేమ్ మహేష్ చంద్ర దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'పిఠాపురంలో? అలా మొదలైంది'. ఈ సినిమాని మహేష్ చంద్ర సినిమా టీమ్, ఎవర్ గ్రీన్ ఎపిక్ సినిమా సంయుక్త నిర్మాణంలో దుండిగళ్ళ బాలకృష్ణ, ఆకుల సురేష్ పటేల్, ఎఫ్.ఎం. మురళి (గోదారి కిట్టయ్య) నిర్మించారు. ప్రముఖ నిర్మాణ సంస్థ ప్రైమ్ షో ఎంటర్టైన్మెంట్ ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 18న విడుదల చేయగా ఈ చిత్రానికి వచ్చిన అనూహ్యస్పందన పై చిత్ర బృందం తమ సక్సెస్ ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ×పృథ్వీ రాజ్ మాట్లాడుతూ...× "తల్లిదండ్రులు పిల్లల క్షేమం కోసం చెప్పే విషయాలు వినకపోతే పిల్లల జీవితాలు ఎలా తారుమారవుతాయో చెబుతూ వచ్చిన ఈ చిత్రాన్ని ప్రేక్షకులంతా ఆదరించడం చాలా సంతోషంగా ఉంది. నేను మొదటిసారి నటించిన సినిమాలో హీరో రాజేంద్రప్రసాద్ గారు. పైన చిన్న నిర్మాతల పాలిట దేవుడు. సమాజంలో సాధారణంగా చూస్తుంది కొన్ని యదార్థ సంఘటనలను ఈ సినిమా ప్రతిబింబిస్తుంది. ఎవరైనా ఒక ఆర్టిస్ట్ బాగా నటిస్తే వారి ప్రతిభను గుర్తించే గొప్ప వ్యక్తులు అంతా ఈ సినిమాలో ఉన్నారు. తెలుగు అమ్మాయిలు హీరోయిన్ గా నటించిన సినిమా ఇది. పవన్ కళ్యాణ్ గారి నియోజకవర్గం పేరిట వచ్చిన ఈ సినిమా ఆయనకు తగ్గట్లు ఎక్కడ తగ్గకుండా ఉంటుంది. ఆయన సినిమాను గుర్తిస్తారని అనుకుంటున్నాను. ప్రేక్షకులు అంతా సినిమాను మరింత ఆదరించవలసిందిగా కోరుకుంటున్నాము" అన్నారు.

'జనవరి 12 విడుదల' మూవీ నుంచి దీపుగా కృతి శెట్టి

విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్, దర్శకుడు అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో మోస్ట్ అవైటెడ్ ఫెస్టివ్ ఎంటర్‌టైనర్ 'జనవరి 12 విడుదల' శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని సురేష్ ప్రొడక్షన్స్, శ్రీమతి అర్చన, జీ స్టూడియోస్ సమర్పిస్తున్నాయి. సినిమా నుంచి వస్తున్న ప్రతి అప్‌డేట్ ఆసక్తిని పెంచుతోంది. 'బావ బామ్మర్ది సౌజన్యంతో' అనే ఇంట్రెస్టింగ్ ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ చిత్ర టైటిల్‌ను మేకర్స్ ఇటీవల హిలేరియస్, ఎంటర్‌టైనింగ్ వీడియో ద్వారా ప్రకటించారు. దీంతో సినిమాపై బజ్ మరింత పెరిగింది. ఇప్పటికే వెంకటేష్, కళ్యాణ్ రామ్ ఫస్ట్ లుక్స్‌ను పరిచయం చేసిన మేకర్స్.. తాజాగా హీరోయిన్ కృతి శెట్టి పుట్టినరోజు సందర్భంగా ఆమెను 'దీపు' గా పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో కృతి శెట్టి ట్రెడిషనల్ అవతార్‌లో ఆకట్టుకున్నారు. పర్పుల్-పింక్ కలర్ హాఫ్ సారీలో అందంగా కనిపించారు. ఆమె ఆహ్లాదకరమైన చిరునవ్వు ఈ ఫస్ట్ లుక్‌కు మరింత చార్మ్, ఎలిగెన్స్‌ను సుకొచ్చింది. ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీమ్ పనిచేస్తోంది. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండగా, సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీ, తమ్మిరాజు ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రొడక్షన్ డిజైనర్ ఏఎస్ ప్రకాష్, ఎస్. కృష్ణ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. వెంకటేష్, కళ్యాణ్ రామ్ కాంబినేషన్‌కు తోడు కీర్తి సురేష్, కృతి శెట్టి లాంటి స్టార్స్ ఉండటంతో ఈ సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇక అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తుండటంతో ఈ చిత్రం ఫెస్టివల్ సీజన్‌లో ఫుల్ ఎంటర్‌టైనింగ్‌గా ఉండబోతోంది. ఈ చిత్రం జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. సంక్రాంతి సీజన్ అనిల్ రావిపూడికి సక్సెస్‌ఫుల్ విండోగా నిలుస్తూ వస్తోంది. తన సినిమాలను వరుసగా ఫెస్టివ్ సీజన్‌లో విడుదల చేస్తూ బలమైన కమర్షియల్ ఎంటర్‌టైనర్స్‌ను అందించిన అనిల్ రావిపూడి.. ఈసారి 'జనవరి 12 విడుదల'తో అద్భుతమైన కమర్షియల్ ఎంటర్‌టైనర్ అందించబోతున్నారు. తారాగణం: విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్, కీర్తి సురేష్, కృతి శెట్టి

కార్తికేయ హీరో,దర్శకుడిగా 'కమ్‌బ్యాక్' కొత్త సినిమా

ట్యాలెంటెడ్ టాలీవుడ్ యంగ్ హీరోల్లో కార్తికేయ గుమ్మకొండ ఒకరు. 'ఆర్ఎక్స్ 100'లో ఆయన నటనకు ఎంతో మంది అభిమానులు ఏర్పడ్డారు. హీరోగా మాత్రమే కాదు... నటుడిగానూ ప్రేక్షకుల మదిలో ఓ ఇంపాక్ట్ క్రియేట్ చేశారు. తనలో స్టైలిష్ విలన్ ఉన్నాడని 'నానీస్ గ్యాంగ్ లీడర్'తో చూపించారు. కోలీవుడ్ స్టార్ అజిత్ 'వలిమై'లో తనదైన విలనిజంతో తమిళ ప్రేక్షకులనూ ఆకట్టుకున్నారు. అయితే ఆయన నుంచి సినిమా వచ్చి రెండేళ్ళు దాటుతోంది. ఇప్పుడు కార్తికేయ గుమ్మకొండ మళ్ళీ కమ్‌బ్యాక్ ఇస్తున్నారు. కథానాయకుడిగా రెండేళ్ళ విరామం తర్వాత కార్తికేయ గుమ్మకొండ చేస్తున్న సినిమా 'కమ్‌బ్యాక్'. ఈ సినిమా ప్రత్యేకత ఏమిటంటే... 'కమ్‌బ్యాక్'తో కార్తికేయ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. స్వీయ దర్శకత్వంలో హీరోగా నటిస్తున్న సినిమాను ఆయన పుట్టినరోజు సెప్టెంబర్ 21న అనౌన్స్ చేశారు. ఈ సందర్భంగా ఓ స్పెషల్ గ్లింప్స్ విడుదల చేశారు. కార్తికేయ క్రియేటివ్ వర్క్స్ పతాకంపై రూపొందుతున్న ఈ సినిమాకు ఆయన సతీమణి లోహితా రెడ్డి నిర్మాత. 'బాక్సింగ్ వరల్డ్‌లో తన పేరు వినిపించి మూడేళ్ళు అవుతోంది. నేనింకా ప్రొఫెషన్ మారిపోయి ఉంటాడేమో అనుకున్నాను. మూడేళ్ళు అవుతుందని నీకు గుర్తు అన్నా ఉంది. అది నాకు కూడా లేదు. అయినా ఇప్పుడు వచ్చి ఏం చేస్తాడు? యా... దట్స్ ట్రూ (అది నిజమే). ఇట్ ఫీల్స్ లైక్ సూసైడ్ మిషన్ (ఓ విధంగా అది ఆత్మహత్య చేసుకోవడమే). మూడేళ్ళ నుంచి ఏమైపోయాడో తెలియలేదు. ఇన్ని రోజులు ఏం చేస్తున్నాడు?' అని వాయిస్ ఓవర్ వినిపిస్తున్న సమయంలో తెరపై టెక్నీషియన్ల పేర్లు పరిచయం చేశారు. ఆ తర్వాత స్కిప్పింగ్, బాక్సింగ్ చేస్తున్న హీరోని చూపించారు.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434